بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: 8

సంచిక : 38-39

వార్షిక చందా 600/-రూ॥

21-28 సెప్టెంబర్ 2023 క్రీ, శ. 04-11 రబీఉల్ అవ్వల్ 1445 హి,ఖ.

21-28 తబూక్ 1402 హి, శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَقَدْ صَرَّفْنَا لِلنَّاسِ
فِیْ ھٰذَا الْقُرْاٰنِ مِنْ کُلِّ مَثَلٍ ۫
فَاَبٰۤی اَکْثَرُ النَّاسِ اِلَّا کُفُوْرًا
(بنی اسرائیل:90)

**అనువాదం: ఈ ఖుర్ఆన్ నందు లోకుల కొరకు మేము నిదర్శనములను త్రిప్పి త్రిప్పి వివరించి యున్నాము. అయినను పలువురు కేవలము కృతఘ్నుత తెలుపుచు నిరాకరించిరి.**

**(బనీ ఇస్రాయీల్: 90)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمْرِہٖ وَاَمْرِہٖ

**శత్రువులను కూడ దుఆలలో మర్చిపోకూడదు అనేది నా అభిమతం. దుఆల విస్తారం ఎంత ఎక్కువగా ఉంటే అంతే పరిణామంలో దుఆలు చేయువారికి ప్రయోజనం చేకూరుతుంది. ఎవరైతే దుఆలలో ఎంత లోభితనంను ప్రదర్శించుతారో వారు అంతగా అల్లాహ్ యొక్క సాన్నిహిత్యం నుండి దూరమవుతారు.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

గుర్తుంచుకోండి. సానుభూతి 3 రకాలుగా ఉంటుంది. మొదటిది బౌతిక పరంగా, రెండవది ఆర్థిక పరంగా, మూడవ రకమైన సానుభూతి దుఆల పరమైన సానుభూతి. ఈ సానుభూతిలో డబ్బు ఖర్చుపెట్టవలసిన అవసరం ఉండదు, బల ప్రయోగం చేయవలసిన అవసరం అంతకన్నా ఉండదు. పైగా దీని అనుగ్రహాలు చాలా విస్తారముగా ఉంటాయి. ఎందుకనగా బౌతిక పరమైన సానుభూతిని మానవుడు అతనిలో శక్తి సామర్థ్యములు ఉన్నప్పుడు మాత్రమే చూపించగలడు. ఉదా॥ ఒక బలహీన, నిస్సహాయ, పేదవాడు ఒకచోట క్రిందపడి కొట్టుమిట్టాడుచున్నచో, శక్తి మరియు సామర్థంలేని మరొ వ్యక్తి అతనిని పైకి లేపడానికి ఏ విధముగా సహాయాన్ని అందించ గలడు?. అదే విధముగా ఒక వ్యక్తి పేదరికం, నిరాధరణ, నిస్సహాయంతో ఆకలితో అలమటిస్తున్నచో ధనము లేకుండా అతని పట్ల ఏ విధముగా సానుభూతిని చూపించగలరు. కాని దుఆతో చూపే సానుభూతి ఎంత గొప్ప సానుభూతి అనగా అట్టి సానుభూతిని చూపడానికి ధనము అవసరం లేదు, శక్తి సామర్థ్యముల అవసరం అంతకన్నా లేదు. నిజానికి చూసినచో మానవుడు మానవుడిగా ఉన్నంత వరకు అతడు ఇతరుల కోసం దుఆలు చేస్తుండవచ్చును. ఇతరులకు ఇలా ప్రయోజనాన్ని చేకూర్చవచ్చును. ఈ సానుభూతి యొక్క అనుగ్రహాలు చాలా విస్తారముగా ఉంటాయి. కావున ఒకవేళ ఏ మానవుడైన ఇట్టి సానుభూతితో ప్రయోజనం పొందనిచో అతడు చాలా దురదృష్ట వంతుడుని అర్థం చేసుకోవలెను.

నేను తెల్పినట్లుగా ఆర్థిక మరియు బౌతిక పరమైన సానుభూతు లను చూపడానికి మానవుడు ఆక్షేపణలకు గురి కావచ్చును. కాని దుఆల పరమైన సానుభూతిని చూపడానికి ఎలాంటి ఆక్షేపణ ఉండదు. శత్రువులను కూడ దుఆలలో మర్చిపోకూడదు అనేది నా అభిమతం. దుఆల విస్తారం ఎంత ఎక్కువగా ఉంటే అంతే పరిణామంలో దుఆలు చేయువారికి ప్రయోజనం చేకూరుతుంది. ఎవరైతే దుఆలలో ఎంత లోభితనంను ప్రదర్శించుతారో వారు అంతగా అల్లాహ్ యొక్క సాన్నిహిత్యం నుండి దూరమవుతారు. వాస్తవమేమనగా, చాలా అపారమైన దేవుని అనుగ్రహాలను పరిమితం చేయడానికి ప్రయత్నించినట్టి వ్యక్తి యొక్క విశ్వాసం కూడ సన్నగిల్లిపోతుంది. **(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 479, ప్రచురణ 2018 ఖాదియాన్).**

**యస్ అలూనక అని ర్రూహి ........ వారు నిన్ను ఆత్మను గూర్చి ప్రశ్నిస్తారు.**

**ఆత్మ అంటే ఏమిటి? అని ఈ ఆత్మను గూర్చి ప్రశ్నించడం జరిగింది. కొందరు ఆత్మ అంటే జిబ్రాయీల్ అని పేర్కొనగా, మరికొందరు ఆత్మ అనగా ఖుర్ఆన్ కరీం అని పేర్కొన్నారు. దేవదూతను మరి కొందరు ఆత్మగా భావించారు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు బనీ ఇస్రాయీల్ అధ్యాయపు 86 వ సూక్తి " **వ యస్ అలూనక అని ర్రూహి ఖులిర్రూహు మిన్ అమ్‌రి రబ్బీ వమా ఊతీతుం మ్మినల్ ఇల్‌మి ఇల్లా ఖలీల** "ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

ఆత్మ అంటే ఏమిటి? అని ఈ ఆత్మను గూర్చి ప్రశ్నించడం జరిగింది. విశ్లేషకులు ఇందుకు అనేక వివరణలు ఇచ్చారు. కొందరు ఆత్మ అంటే జిబ్రాయీల్ అని పేర్కొనగా, మరికొందరు ఆత్మ అనగా ఖుర్ఆన్ కరీం అని పేర్కొన్నారు. ఇందుకు కారణం ఈ సూక్తికి ముందు మరియు తదుపరి సూక్తులలో ఖుర్ఆన్‌ను గూర్చియే ప్రస్తావించడం జరిగింది. (బహెరే ముహీత్) ఈ ప్రపంచాన్ని సృష్టించు బాధ్యత గల దేవదూతను మరి కొందరు ఆత్మగా భావించారు. ఇంకా కొందరు విశ్లేషకులు ప్రతి దేవదూత ఆత్మయే అని వివరించారు. మరి కొందరు అల్లాహ్‌ను కీర్తించుటకు, స్మరించుటకు పుట్టించబడిన ఒక ప్రత్యేక దేవదూతయే ఆత్మ అని పేర్కొన్నారు. మరి కొందరు ఈ సూక్తిని అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింలకు ఆపాదిస్తూ 100 తలలు ఉన్న అనుచరుడు అని, ఒక్కొక్క తలకు 100 నోర్లు ఉన్నాయని, ప్రతి నోటిలో 100 నాలుకలు ఉన్నాయని, ప్రతి నాలుక 100 భాషలలో అల్లాహ్ తాలాను స్మరించుస్తుందని పేర్కొన్నారు. బహుశా ఆయా విశ్లేషకులు ఈ కథనాన్ని ప్రస్తావించి ఈ విధముగా దేవున్ని స్మరించు హక్కును నెరవేర్చినామని అర్థం చేసుకోని ఉండవచ్చును. నిజానికి ఇలాంటి స్మరణ కంటే గొప్పగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజమే అల్లాహ్ తాలాను స్మరిస్తుంది. ప్రపంచ వ్యాప్తముగా ముసల్మానులు జీవిస్తున్నారు. వారు వేలాది భాషలలో మాట్లాడు తుంటారు. అలా వారు ప్రతి భాషలో అల్లాహ్‌ను స్మరించు కుంటూనే ఉన్నారు. గౌరవనీ యులైన ఉపాధ్యాయులు హజ్రత్ మౌల్వీ నూరొద్దీన్ సాహెబ్ రజి గారు ఈ సూక్తిలో ఆత్మ అనగా పవిత్ర ఖుర్ఆన్ అనియే అనువాదించేవారు. ఈ అర్థం పైన పేర్కొనబడిన అర్థాలన్నింటి కంటే చాలా గొప్పగా ఉన్నది. పైగా సరైనది కూడ. ఎందుకనగా ఈ సూక్తికి ముందు మరియు తదుపరి సూక్తులలో ఖుర్ఆన్ కరీంను గూర్చిన ప్రస్తావనయే ఉన్నది. కాని అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ స్థాపకులైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ సూక్తిని గూర్చి ఎంతో వివరముగా స్పష్టముగా చర్చించారు. ఇక్కడ పేర్కొన బడిన ఆత్మ అనే పదం మానవుని ఆత్మనే సూచిస్తుందని తెలిపారు. అంతేగాకా ఈ సూక్తిలో గల ఆత్మను గూర్చి చాలా గొప్ప గొప్ప విషయాలను ప్రస్తావించారు.

(తదుపరి సంచికలో...)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### ఒకవేళ నగదు దొరికినప్పడు.

(2426) హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. 100 అష్రీఫీలు ఉన్నటు వంటి ఒక సంచి నాకు దొరికింది. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. (ఆపై జరిగిన విషయాన్ని తెలిపాను. అందుకు) హుజూర్ (స) ఒక సంవత్సరం పాటు దొరికిన విషయాన్ని (ప్రజలలో) ప్రచారం చేస్తూనే ఉండుము అని ఆదేశించారు. కావున నేను సంవత్సరం పాటు ప్రకటన చేస్తూనే ఉన్నాను. కాని ఎవరు కూడ అది తనదేని అని నా వద్దకు రాలేదు. ఆ తరువాత నేను మరల హుజూర్ (స) సన్నిధిలో అదే విషయాన్ని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ (స) మరొక సంవత్సరం పాటు ప్రకటన చేస్తూనే ఉండమని ఆదేశించారు. కావున నేను మరల ప్రకటన చేస్తూనే వచ్చాను. అయినా కూడ ఎవరు రాలేదు. ఆ తరువాత నేను మూడవ సారి హుజూర్ (స) సన్నిధిలో అదే విషయాన్ని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ (స) ఆ సంచిని మరియు దాని మూతికి కట్టిన కట్టును, అందులో ఉన్నటు వంటి నగదును లెక్కించి గుర్తుపెట్టుకొనుము. ఒకవేళ ఆ సంచి యజమాని వచ్చినచో అప్పగించుము లేనిచో ఆ సంచి నుండి నీవు ప్రయోజనాన్ని పొందుము అని తెలిపారు. కావున నేను (ఆ సంచి నుండి) ప్రయోజనాన్ని పొందాను. ఆ తరువాత మక్కాలో నాకు ఆ సంచి యజమాని కలిసాడు. (వివరణ తదుపరి సంచికలో)

ఈ సంచికలో......


1. అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌పై హైదరాబాద్‌కు చెందిన మున్సిఫ్ పత్రిక చేసిన ఆరోపణలకు సమాధానాలు ఉన్నాయి. ......... పుట 2లో.

2. 31 మార్చి 2023కు చెందిన హుజూర్ అన్వర్ గారి జుమా ప్రసంగం ............ పుట 3లో.

3. 21 ఏప్రిల్ 2023కు చెందిన హుజూర్ అన్వర్ గారి జుమా ప్రసంగం ............ పుట 9లో.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

(2వ భాగం)

"مجھ کو کافر کہہ کے اپنے کفر پر کرتے ہیں مہر
یہ تو ہے سب شکل ان کی ہم تو ہیں آئینہ دار"

(منظوم کلام حضرت مرزا غلام احمد قادیانی مسیح موعود و مہدی معہود علیہ السلام)

# అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌పై హైదరాబాద్ మున్సిఫ్ పత్రిక చేసిన ఆరోపణలకు సమాధానాలు.

కొన్ని రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వఖ్ఫ్ బోర్డు నుండి అహ్మదీయులు ముస్లిం కారు, వారు ముస్లిమేతరులు అని ప్రకటించడంతో కేంద్ర మైనారిటి వ్యవహారాల మంత్రివర్యులు స్మృతీ ఈరాని గారు ఏ రాష్ట్ర వఖ్ఫ్ బోర్డుకు ఏ వ్యక్తిని గాని, ఏ వర్గాన్ని గాని వారి ధర్మము నుండి వెలివేసే అధికారం లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో అనేక వార్త ప్రతికలు వఖ్ఫబోర్డు ప్రకటనను సమర్ధిస్తూ మరియు అహ్మదియ్య జమాఅత్‌ను వ్యతిరేకిస్తూ చాలా చాలా కథనాలను ప్రచురించాయి. ఆయా పత్రికలో ఒకటైన హైదరాబాద్ మున్సిఫ్ పత్రిక జులై 25వ తేది నాటి సంపాదకీయంలో అదే విధముగా జమీఅతుల్ ఉలమా హింద్ తన ప్రెస్ రిలీజ్‌లో అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాంపై చేసిన ఆరోపణలను మేము గత సంచికలో పేర్కొన్నాము. అంతేగాకా ఆయా ఆరోపణలకు మేము క్రమపద్ధతిలో వివరముగా సమాధానం ఇస్తాము అని కూడ తెలిపాము. ముందుగా మేము హైదరాబాద్‌కు చెందిన మున్సిఫ్ పత్రికకు చెందిన ఆరోపణలకు సమాధానాలు ఇస్తున్నాము. మున్సిఫ్ పత్రిక ఇలా ఆరోపించింది...

○ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మరియు వారిని విశ్వసించు ప్రజలు ఇతర మతాల పట్ల కల్గియున్నటువంటి అభిప్రాయాలను, గతంలో ఆంగ్లేయులతో కలిసి చేసిన కుట్రలను గూర్చి సామాన్య ప్రజలకు తేలియజేయవలసిన బాధ్యత జమీఅతుల్ ఉలమా హింద్, జమాఅతే ఇస్లామీయ, జమీఅతు అహలే హదీస్, సున్ని ఉలమా కౌన్సిల్ మరియు ప్రత్యేకించి ముస్లిం పర్సనల్‌లా బోర్డు.......లపై ఉన్నది.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకులు మరియు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులు ఇతర మతాల పట్ల ఎలాంటి విశ్వాసాలను కల్గియున్నారో, అదే విధముగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాతు వస్సలాం మరియు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులు ఆంగ్లేయులతో కలిసి ఎలాంటి కుట్రలు కుతంత్రాలకు పాల్పడ్డారు అనే విషయాలను గూర్చి సంపాదకుడు వివరముగా వ్రాయాలేదు. వ్రాసినచో వాటికి కూడ తప్పకుండా సమాధానాలను ఇచ్చేవారము. ఇలాంటి నిరాధార మరియు నిజాయితిలేని ఆరోపణలకు మేము ఏమని సమాధానం ఇవ్వగలము?. ఇలాంటి తప్పుడు విషయాలు అనగా అబద్ధం ఎక్కువగా ఉండి, స్పష్టత లేని విషయాల పట్ల వివేకవంతులు మరియు సత్య స్వభావులు అయిష్టతను చూపెదరు.

ఇక వాస్తవానికి వచ్చినచో ఇతర మతాల పట్ల అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు ఉన్న విశ్వాసం ఏమిటనగా అవన్నియు అల్లాహ్ తాలా వైపు నుండి ఏర్పాటు చేయబడ్డాయి. కాని కాలం గడిచిన కొద్ది వాటిలో కొన్ని చెడులు మమేకం అయ్యాయి. అలా అవి మానవ కల్పితాలకు గురిఅయ్యాయి. ఖుర్‌ఆన్ బోధనల ప్రకారంగా చూసినచో అన్ని మతాలు మరియు అన్ని జాతుల వారి కొరకు అల్లాహ్ తాలా ప్రవక్తలను , సందేశహరులను పంపినట్లుగా తెలుస్తుంది. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. వలికుల్లి ఉమ్మతిన్ రసూలున్ (యూనూస్:48) మరల ఇలా తెలిపాడు. వలికుల్లి ఖౌమిన్ హాదిన్ (అర్రాద్:8) ఖుర్‌ఆన్ కరీం యొక్క ఈ సిద్ధాంతాల మేరకు మరియు స్పష్టత వలన మేము శ్రీరామున్ని, శ్రీ కృష్ణుడిని కూడ అల్లాహ్ యొక్క అవతార పురుషులుగానే భావిస్తుంటాము. గతంలో మా ఈ అభిమతాన్ని అహ్మదియేతర ముస్లింలు చాలా చెడు అభిప్రాయంగా, ఇస్లాం విశ్వాసాలకు భిన్నమైనదిగా భావించేవారు. కాని నేడు వారి నుండి కూడ వీరందరు అల్లాహ్ యొక్క అవతారపురుషులు అనే నానుడి కూడ వినిపిస్తుండడం విశేషం. అదే విధముగా నేడు వారు జిహాద్ విషయంలో కూడ మా సిద్ధాంతంతో ఏకీభవిస్తున్నారు. గతంలో అవిశ్వాసులతో ఎట్టిపరిస్థితులలోనైన జిహాద్ చేయాలని ప్రసంగాలు చేసేవారు. కాని నేడు వారికి ఇలాంటి ప్రసంగాలు చేయడానికి ధైర్యమే లేదు. అందుకే నేడు వారు ఒకే పళ్ళెంలో అందరు కలిసి భుజించాలి అనే నానుడిని అందుకున్నారు. సరే ఆలస్యమైన సరే చివరికి వారు కూడ మా వెనకాలే నడువవలసి ఉన్నది. అన్ని మతాలను, వారి మహాపురుషులను, ఆయా మతాల స్థాపకులను గౌరవించాలని ఇస్లాం మనకు బోధిస్తుంది. అంతేగాకా విజ్ఞతతో, వివేకంతో వారికి ఇస్లాం సందేశాన్ని అందించాలని కూడ తెల్పుతున్నది. అన్య మతాలను గూర్చి అహ్మదియ్య ముస్లిం జమాఅత్ యొక్క అభిమతాలను గూర్చి ఇక్కడ సంక్షిప్తముగా పేర్కొనడం జరిగింది.

ఇకపోతే ఆంగ్లేయులతో కలిసి కుట్రలు, కుతంత్రాలు చేశారు అనే ఆరోపణ విషయానికి వచ్చినచో మేము ముందే తెల్పినట్లుగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఎలాంటి కుట్రలు చేసింది?. ఏ విధముగా చేసింది? అనే ఈ ఆరోపణలను గూర్చి సంపాదకుడు ఎలాంటి స్పష్టతను, వివరణను ఇవ్వలేదు. ఒకవేళ నిజంగా కుట్రలు చేసినట్లైయితే వాటిని గూర్చి చాలా విషయాలు తెలిసి ఉండవచ్చును. వాటిలో నుండి కొన్నింటినైన మున్సిఫ్ పత్రిక వారు తమ పాఠకులకు తెలియజేయవల్సింది. లేదా వాటిని గూర్చి మీరే అన్వేషణలు జరిపి చూడండి అని పాఠకులకే తెలుపవలసింది. వాస్తవమేమనగా ఇదొక తీవ్రమైన అసత్య ఆరోపణ. పైగా నిరాధారమైన ఆరోపణ.

ముసల్మానుల ప్రయత్నాలను మరియు ఐక్యతను దెబ్బతీయడం కోసమే మిర్జా గులాం అహ్మద్ ఖాదియానిని నిలబెట్టారని, అంతేగాకా వారి ద్వారా ప్రవక్తుత్వపు ప్రకటన చేయించారని, తద్వారా ముసల్మానులు ఆంగ్లేయులను వ్యతిరేకించడం వదిలి వారిని వ్యతిరేకిస్తుంటారని ఆ సమయంలో ఆంగ్లేయులు విశ్రాంతి తీసుకోవచ్చని భావించినట్లుగా కూడ చెప్పుకోవడం జరుగుతుంది. ఇదొక అర్థం లేని ఆరోపణ. అబద్ధం తప్ప ఇందులో మరేమి లేదు. ఒకవేళ ఈ ఆరోపణలో ఏ కొంచం వాస్తవం ఉన్న నిశ్చయముగా ఆధారాలతో తప్పకుండా బయటపెట్టేవారు. కాని వారు ఈ విషయంలో ఎలాంటి ఆధారాలను బయటపెట్టలేక పోతున్నారు. మొత్తానికి ఎంతో విచారంతో తెల్పు విషయమేమనగా ఏ విధముగానైతే వారి పూర్వీకులైన మౌల్వీలు సనా ఉల్లాహ్ అమృతసరి, మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించుటలో జీవితం మొత్తం అబద్ధం పలుకుతూ వచ్చారు. ఆ వృత్తిని నేడు వీరు ఎంచుకున్నారు. వాస్తవమేమనగా ప్రజలముందు అబద్ధం ఆడడం వారికి తప్పనిగతి. వీరు నిజం పలికినచో ప్రజలు అహ్మదియ్యత్ వైపు ఆసక్తిని చూపుతారు అనేవాస్తవం వీరికి తెలుసు. అయినా కూడ అప్పుడప్పుడు వారి నోటి నుండి కూడ నిజాలు బయటికి వస్తూనే ఉంటాయి. ఒక మౌలాన యూటూబ్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఫార్సి పద్యమును ఊగుతూ ఎంతో మధురముగా పాడారు. అంతేగాక ఆ పద్యపు అర్థాన్ని ఉర్దూలో విడమర్చి చెప్పాడు. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశంసించడంలో మరియు హుజూర్ (స) వైభవాన్ని తెల్పడంలో ఈ పద్యం చాలా అద్భుతమైనదని కూడ తెలిపాడు. మరొక మౌల్వీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అద్వైతంపై రచించిన రచనలు ఎంతో అధ్భుతముగా ఉన్నాయని పేర్కొన్నాడు. మిర్జాగులాం అహ్మద్ ఖాదియానీ ఒక అసాధారణమైన వాగ్వివాధ చాతుర్యం గలవారని, వారు (అ) ఆర్యులతో, క్రైస్తవులతో పెద్ద పెద్ద వాగ్వివాధములు చేసి విజయాన్ని సాధించారని కూడ అహ్మదియ్యేతర పండితులు అంగీకరిస్తారు. ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్నఏమిటనగా ఆంగ్లేయులే క్రైస్తవ ఫాద్రీలను, వారి పండితులను ఓడించమని, వారి మతాన్నే మట్టిలో కలుపమని హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాంను నిలబెట్టారా?. ఈ విషయాన్ని ఏ బుద్ధి మంతుడైన అంగీకరించగలడా?. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణుల ప్రకారం అల్లాహ్ తాలా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను ఈ కాలపు మసీహ్ మరియు మహ్దిగా అవతరింపజేశాడు. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వైభవోపేతమైన స్థానాన్ని అధిరరోహించినందునే వారు అలైహిస్సలాం తమ పూర్తి సామర్థ్యంతో క్రైస్తవుల సిద్ధాంతపు చెడులను బహిర్గతం చేశారు. పైగా వారిని సంస్కరించి వారికి సన్మార్గంను చూపడం కోసం కూడ పూర్తి స్తాయిలో ప్రయత్నించారు. ఇలాంటి పరిస్థితులలో వారు అలైహిస్సలాం ఆంగ్లేయులతో చాటుమాటు ఒప్పందం చేసుకున్నారని ఎవరైన భావించగలరా?. నిజానికి వారు అలైహిస్సలాం క్రైస్తవ మతాన్ని నలువైపుల నుండి ఓడిస్తూ వస్తున్నారు. కావున హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం ఆంగ్లేయులతో ఒప్పందం చేసుకున్నారనడం ఏమాత్రం సరికాదు. వారు (అ) ఇలా పేర్కొన్నారు:

"ప్రజలు అన్యాయంగా ఏ మాత్రం దైవభీతి లేకుండా మా మహోన్నతులైన దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను చెడు పదాలతో గుర్తు చేస్తుంటారు. అంతేగాకా ఆ మహోన్నతునిపై అర్థంపర్థం లేని అభండాలు వేస్తుంటారు. దూషిస్తుంటారు. అలాంటి వారితో మేము ఎందుకని సంధి చేసుకోవాలి. మేము పుట్టలలో ఉన్న పాములతో, అడవిలో ఉన్న క్రూర మృగాలతో సంధి చేసుకోగలము కాని మాపట్ల మా ప్రాణాలు, మా తల్లిదండ్రుల కంటే ఎక్కువ ప్రేమానురాగలను కల్గిన మా దైవ ప్రవక్తపై అసభ్యకరమైన ఆరోపణలు చేయువారితో మేము ఎట్ట పరిస్థితులలో సంధి చేసుకోమని నేను నిజాన్ని చెబుతున్నాను. దేవుడు మా అందరికి ఇస్లాం ధర్మంలోనే మరణాన్ని ప్రసాదించుగాకా!, మా విశ్వాసం వ్యర్థమయ్యే ఏ పనిని కూడ మేము చేయలేము." (పైఘామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 459)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా పేర్కొన్నారు: " మాకు మరియు క్రైస్తవులకు ఎలాంటి పోలికలే లేవు. మానవజాతికే సర్వోశ్రేష్టులుగా, పవిత్రులుగా, పామరులుగా విశ్వసించే మా దైవ ప్రవక్తను వారు మోసగాడు అని అంటారు....... మా ధర్మం మరియు మా ధర్మగ్రంథము రెండు క్రైస్తవ ధర్మాన్ని ఆది నుండి అంతం వరకు అపవిత్రమైనదిగా, మలినమయమైనదిగా భావిస్తాయి. నిజానికి ఆ ధర్మము అలాగే ఉన్నది. ఇలాంటి క్రైస్తవులతో మేము ఎలా సంధిని చేసుకోగలము?. మతం పరంగా మాకు క్రైస్తవులకు ఏ మాత్రం ఎలాంటి పోలికయే లేదు. "
(దాఫిఉల్ బలా, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 241) **(తదుపరి సంచికలో)**

# జుమా ప్రసంగము

**ఒకవేళ మనం ఈ రమజాన్ మాసం నుండి నిజమైన అనుగ్రహాలను పొందాలనుకుంటే మనం ప్రార్థనలతో పాటు, ఖుర్ఆన్ కరీం పారాయణంను పారాయణం చేయాలి. వాటివైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి.**

**మనం ఖుర్ఆన్ కరీంను పారాయణం చేస్తూ, అనువాదంను మరియు విశ్లేషణలను చదవడం మరియు వినడం చేస్తున్నప్పుడే మనకు అందులో ఉన్నటు వంటి ఆదేశాలను గూర్చిన అవగాహన పెరుగుతుంది. అప్పుడే మనం వాటిని మన జీవితంలో భాగంగా మల్చుకోగలము. మన జీవితాలను ఖుర్ఆన్ బోధనలకు అనుగుణముగా మల్చుకోవచ్చును. ఫలితముగా అల్లాహ్ తాలా అనుగ్రహాలను పొందువారము అవుతాము.**

**ఖుర్ఆన్ షరీఫ్ సంపూర్ణమైన మరియు శాశ్వతమైన ధర్మశాస్త్ర గ్రంథము.**

**ఖుర్ఆన్ షరీఫ్ అన్ని బోధనలకు ఖజానా.**

**రమజాన్ మాసంలో దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి.**

**అల్లాహ్ తాలా అన్ని ప్రాంతాలలో ఉన్న అహ్మదీయులందరిని అన్ని రకాల విపత్తుల నుండి కాపాడుగాకా!. అల్లాహ్ తాలా దృష్టిలో సంస్కరణకు యోగ్యం గాని వారిని తగిన విధముగా శిక్షించుగాకా!. తద్వారా అన్యులు కూడ అల్లాహ్ తాలా ఆదేశానుసారం ఆచరించుదురు గాకా!.**

**ప్రపంచం కోసం ప్రత్యేకించి దుఆలు చేయండి. అల్లాహ్ తాలా యుద్ధ పరిస్థితుల నుండి ప్రపంచాన్ని కాపాడుగాకా!.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి వివేకవంతమైన ఉపదేశాల దృష్ట్యా ఖుర్ఆన్ కరీం విశిష్టతలు, స్థాయి, అంతస్థులు మరియు వైభవాన్ని గూర్చిన ప్రస్తావన.**

**మౌలానా మునవ్వర్ అహ్మద్ ఖుర్షీద్ సాహెబ్ మాజి ముబల్లిఘ్ ఆఫ్రికా, ముకర్రం ఎక్బాల్ అహ్మద్ మునీర్ సాహెబ్ మురబ్బి సిల్‌సిలా పాకిస్తాన్ గార్ల మరియు సయ్యద నుస్రత్ జహాఁ భేగం సాహెబా ఖాదియాన్ గార్ల మృతి. మృతుల విశిష్టతల ప్రాస్తవన మరియు పరోక్ష జనాజ నమాజ్ ల ప్రకటన.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 31 మార్చి 2023 ( 31 అమాన్ 1402) మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్ యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈరోజుల్లో మనం రంజాన్ మాసంలో ప్రయాణిస్తున్నాము. ఇది ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించే మాసం. విశ్వాసుల సంఘంలో ఇలాంటి వాతవరణం ఏర్పడాలి. ఈ మాసంలో ఉపవాసంతో పాటు, ఆరాధనకు కూడా ఎక్కువ శ్రద్ధ ఇవ్వబడుతుంది. ఇవ్వాలి కూడ. పవిత్ర ఖురాన్‌ను పఠించడానికి మరియు వినడానికి ఎక్కువ శ్రద్ధ చూపబడుతుంది. ఎవరైనా ఉపవాసం యొక్క నిజమైన శుభాలను పొందాలనుకుంటే, ఆరాధనతో పాటు, పవిత్ర ఖురాన్ చదవడం మరియు వినడం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి. పవిత్ర ఖురాన్‌తో రంజాన్‌కు ప్రత్యేక సంబంధం ఉంది, లేదా రంజాన్‌తో పవిత్ర ఖురాన్‌కు ప్రత్యేక సంబంధం ఉంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో ఇలా పేర్కొన్నాడు: షహ్‌రు రమజానల్లజీ ఉన్‌జిల ఫీహిల్ ఖుర్ఆను హుదన్ ల్లిన్నాసి వ బయ్యినాతిన్ మ్మినల్ హుదా వల్ ఫుర్ఖాన్ (బఖ్రాహ్: 186) “రంజాన్ మాసం అంటే మానవాళికి మార్గదర్శకత్వం మరియు సన్మార్గమునకు సంబంధించిన స్పష్టమైన రుజువులతో ఖురాన్ అవతరింప జేయబడింది.” మార్గదర్శకాలను మరియు దైవ నిదర్శనాలను కూడ కల్గియున్నది.

కొన్ని ప్రామాణికమైన కథనాల ప్రకారం, రంజాన్ మాసపు 24వ తేదిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై మొదటి దైవవాణి అవతరించింది. (సునన్ అల్-కుబ్రా లిల్-బైహికి కితాబ్ అల్-జిజ్యా వాల్యూం. 9 పేజి. 317 హదీస్ 18649 ప్రచురించబడిన దార్ అల్-కుతుబ్ బెహ్‌రూత్ 2003), (అల్-ఇత్కాన్ ఫి ‘ఉలూమ్ అల్-ఖురాన్ (అనువాదం) వాల్యూం.1, పుట 221 మక్తబతుల్ ‘ఇల్మ్, లాహోర్)

అదే విధంగా, ప్రతి సంవత్సరం జిబ్రాయిల్ అలైహిస్సలాం రంజాన్ మాసంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఒకసారి ఖురాన్ యొక్క మొత్తం పఠనాన్ని పూర్తి చేసేవవాడు. కాని చివరి సంవత్సరంలో అతను దానిని రెండుసార్లు పూర్తి చేశాడు. (సహీహ్ అల్-బుఖారీ కితాబ్ల్ ఫజైల్ అల్-ఖురాన్ బాబ్ కానా జిబ్రీల్ య’రుదు అల్-ఖురాన్ ‘అలా అల్-నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 4998)

మొత్తానికి పవిత్ర ఖురాన్ రంజాన్‌కు సంబంధించి ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది.

అందువల్ల, ఈ నెలలో పవిత్ర ఖురాన్‌ను చదవడం మరియు దాని వ్యాఖ్యానాన్ని చదవడంతోపాటు వినడంపై కూడా మనం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. రంజాన్‌కు సంబంధించిన కార్యక్రమాలు ఎంటిఏలో ప్రసారం చేయబడుతున్నాయి, అలాగే ఖుర్ఆన్ పాఠములను కూడ బోధించడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి.

మనం పవిత్ర ఖురాన్‌ను దాని అనువాదంతో పాటు పఠించి, దాని వ్యాఖ్యానాన్ని చదివి, వింటేనే, అందులో పేర్కొన్న ఆజ్ఞలను మనం నిజంగా అర్థం చేసుకుని, వాటిని మన జీవితాల్లో చేర్చుకుని, ఖురాన్ బోధనలకు అనుగుణంగా మన జీవితాలను తీర్చిదిద్దుకోగలుగుతాము మరియు అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందువారము అవుతాము.

కాబట్టి, మనం రంజాన్ యొక్క నిజమైన శుభములను పొందాలనుకుంటే, పవిత్ర ఖురాన్ పఠనం పట్ల మనం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మసీదులలో జరిగే పవిత్ర ఖురాన్ పాఠాలను కూడా శ్రద్ధగా వినాలి. పవిత్ర ఖురాన్ యొక్క ప్రాముఖ్యతను, దాని శ్రేష్ఠతలను మరియు దాని స్పష్టమైన రుజువులను గూర్చి నేటి కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఎంతో స్పష్టంగా మనకు వివరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలను ఆధారం చేసుకొని కొంత కాలంగా నేను ఈ విషయంను గూర్చి ప్రసంగాలలో తెల్పుచున్నాను. కావున వాటిని పదే పదే వినడం వైపు, చదవడం వైపు, వాటిని శ్రద్ధతో నేర్చుకొనువైపు దృష్టిని సారించవలసిన అవసరం ఉన్నది. అప్పుడే మనకు వాటిని గుర్చి నిజమైన అవగాహన మనం మనలో పెంపొందించుకోగలము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతువస్సలాం గారి ఉపదేశాలను ఆధారం చేసుకొని నేడు కూడ నేను కొన్ని ఉపదేశాలను మీముందు ప్రస్తావించుతాను. ఖుర్ఆన్

షరీఫ్ శాశ్వతమైన మరియు చిరస్మరణీయమైన ధర్మగ్రంథమని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు:“సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆదేశాలు మరియు ఆజ్ఞలు రెండు రకాలుగా ఉంటాయి: కొన్ని శాశ్వతమైనవి మరియు చిరస్మరణీయమైనవి, మరికొన్ని సందర్భానుసారమై అవసరం కారణంగా వెల్లడి చేయబడతాయి. అయినప్పటికీ అవి కూడ ఒక స్థిరత్వంను కల్గియుంటాయి. ” అవి తాత్కాలికమే అయినప్పటికి అవి కూడ స్థిరత్వంను కల్గియుంటాయి. కాని అవి ీ సందర్భానుసారంగా ఉన్నాయి . ఉదాహరణకు, ప్రయాణంలో నమాజ్‌లు మరియు ఉపవాసాల ఆదేశాలు ఒకరకంగా ఉంటాయి. ఇంట్లో ఉన్నప్పుడు మరొక రకంగా ఉంటాయి. ” అనగా ప్రయాణంలో నమాజ్‌లను కలిపి చదవచ్చును. వాటి సంఖ్యను తగ్గించవచ్చును. కాని సాధారణ పరిస్థితులలో నమాజ్‌లను పూర్తి స్థాయిలో చదవలసి ఉంటుంది. అదే విధముగా ఉపవాసాలు ప్రయాణంలో పాటించకూడదు. కాని సాధారణ పరిస్థితులలో ఇంట్లో ఉన్నప్పుడు ఆరోగ్యముగా ఉన్న ప్రతి ఒక్కరిపై ఉపవాసాలు విధిగావించబడ్డాయి. మరల ఇలా తెలిపారు. రెండవ ఆదేశం ఏమిటనగా, “ఒక మహిళ బయటికి వెళ్ళుచున్నప్పుడు ముసుగును ధరిస్తుంది. ” ఇది మహిళలకు ఒక ప్రత్యేక స్థితిలో అనుమతించబడింది. “ కాని ఇంట్లో ఉన్నప్పుడు ధరించవలసిన అవసరం ఉండదు. ముసుగు ధరించరు. ” ముసుగు ధరించే ఆదేశం ఇంటి నుండి బయటికి వెళ్ళినప్పుడు మాత్రమే వర్తిస్తుంది. అదే విధముగా ఎవరి ముందు ముసుగు ధరించాలి. ఎవరి ముందు ముసుగు ధరించవలసిన అవసరం లేదో వాటిని కూడ వివరించి చెప్పడం జరిగింది. మరల హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు: “....... తౌరాత్ మరియు ఇంజీల్‌లో పేర్కొనబడిన ఆదేశాలు తాత్కాలికమైనవి మరియు ఆ కాలపు అవసరాలకు అనుగుణంగా ఉన్నాయి, అయితే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకువచ్చిన ధర్మశాస్త్రం మరియు ధర్మగ్రంథం శాశ్వతమైనవి. ఈ కారణంగా, అందులో ప్రస్తావించబడిన ఆదేశాలు పరిపూర్ణమైనవి మరియు సంపూర్ణమైనవి. పవిత్ర ఖురాన్ శాశ్వతమైన చట్టం. పవిత్ర ఖురాన్ అవతరింపబడకపోయినా కూడ తౌరాత్ మరియు ఇంజీల్‌లు రద్దు చేయబడేవి. ఎందుకంటే అవి శాశ్వతమైనవి మరియు చిరకాలం కొనసాగు ధర్మశస్త్రలు కావు. (మాల్ఫుజాత్, సంపుటి 3, పుట 42, ఎడిషన్ 1984)

అందువల్ల, పవిత్ర ఖురాన్ యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే, దాని మార్గదర్శకత్వం అన్ని పరిస్థితులకు అనుగుణంగా ఉంటుంది, ఇది పరిపూర్ణమైన బోధన మరియు ఇది అన్ని కాలాలకు సంబంధించినది.ఆరోపణలు చేయువారు ఉదా॥ ఇప్పుడు ఇచ్చిన ముసుగు విషయంపై కూడ ఆరోపణలు చేస్తుంటారు. అనగా నేటి కాలంలో ముసుగు ధరించవలసిన అవసరం లేదని అంటారు. కొన్ని సందర్భాలలో మన యువతులు కూడ వారి మాటలకు ప్రభావితులైపోతారు. కాని స్వయముగా వారే మరల ముసుగును ఆంశాన్ని సమర్ధిస్తారు. ఈ ఆంశంపై పత్రికలలో వ్యాసాలను వ్రాస్తుంటారు. కొన్ని మహిళ సంఘాలు కూడ ఈ ఆంశాన్ని లేవనెత్తుతున్నాయి. పత్రికలు కూడ కొన్ని సార్లు వారి అభిప్రాయాలను ప్రచురిస్తుంటాయి. పురుషులు, మహిళలు పరస్పరం విచ్చల విడిగా ఉండడం వలన అనేక రకాల చెడులు ఉద్భవిస్తున్నాయి. కావున మహిళలకు, పురుషులకు వేరు వేరు వ్యవస్థలు ఉండాలని నేడు కొందరు ఆలోచిస్తున్నారు.

మరల తమ అవతరణ యొక్క ముఖ్యోద్దేశంను గూర్చి మరియు ఖుర్ఆన్ కరీం శాశ్వతమైన ధర్మశాస్త్రమని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు. “నా అవతరణ యొక్క ముఖ్యోద్దేశంను (లక్ష్యం) గురించి జాగ్రత్తగా వినండి, నా అవతరణ యొక్క ముఖ్యోద్దేశం ఇస్లాంను పునరుద్ధరించడం మరియు పునరుద్ఘాటించడం. నేను కొత్త ధర్మశాస్త్రాన్ని నేర్పించడానికి లేదా క్రొత్త ఆదేశాలను జారి చేయడానికి లేదా నూతన ధర్మశాస్త్రమును తీసుకరావడం కోసం అవతరించాను అని భావించకండి. అలా ఎన్నడు కాదు. ఒకవేళ ఎవరైన ఇలా ఆలోచించినచో నా దృష్టిలో అతడు మార్గభ్రష్టుడు మరియు అధర్మికుడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ధర్మశాస్త్రము మరియు ప్రవక్తుత్వం పరిపూర్ణతకు చేరుకున్నది. ఇకపై ఎలాంటి ధర్మశాస్త్రము అవతరించదు. ఖుర్ఆన్ మజీద్ అంతిమ ధర్మశాస్త్రము. అందులో ఒక చుక్క లేదా గుర్తుల మార్పు చేర్పుల అవసరమే లేదు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభములు, అనుగ్రహాలు, ఖుర్ఆన్ షరీఫ్ యొక్క బోధనలు, మరియు మార్గదర్శకాల ఫలములు ఎన్నటికి అంతం కాజాలవు. ఇది సత్యం. అవి అన్ని కాలములలో తాజాగా లభిస్తుంటాయి. ఆయా అనుగ్రహాలు మరియు శుభములను నిరూపించడం కోసమే అల్లాహ్ నన్ను అవతరింప జేశాడు. (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 245, ఎడిషన్ 1984) అంటే పవిత్ర ఖురాన్‌ను అందరూ అర్థం చేసుకోలేరు. కొన్ని విషయాలకు వివరణలు అవసరం, మరియు దీనిని అందించడానికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ చివరి రోజులలో తనను అవతరింపజేశాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినారు.

మరల వారు (అ) ఇలా తెలిపారు. “పవిత్ర ఖుర్ఆన్ ఒక అద్భుతం, ఇది ఎన్నడూ లేనిది మరియు ఎప్పటికీ ఉండదు (దీనికి ఇంతకు ముందు అలాంటిదేమీ రాలేదు లేదా అలాంటిదేమీ కనుగొనబడలేదు). దాని అనుగ్రహము మరియు శుభముల ద్వారములు ఎల్లప్పుడు తెరువబడే ఉంటాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ప్రజ్వరిల్లినట్లుగా అన్ని కాలములలో ప్రజ్వరిల్లును. ఇదియే గాకుండా ప్రతి ఒక్కరు వారి సంకల్పానికి అనుగుణంగా మాట్లాడతారని కూడా గుర్తుంచుకోవాలి. ధైర్యం, పట్టుదల, సంకల్పం మరియు ఉద్దేశ్యం ఎంత ఎక్కువగా ఉంటే, వారి ప్రసంగం యొక్క ప్రమాణికం కూడ అంత ఎక్కువగా ఉంటుంది. దైవవాణి కూడా అదే నియమానికి కట్టుబడి ఉంటుంది.” ఒక సాధారణ వ్యక్తి తన జ్ఞానానికి అనుగుణంగా సంభాషించినట్లే, దైవవాణి కూడ ఒక ప్రమాణికాన్ని కలిగి ఉంటుంది. ‘ ఎవరివైపు దైవవాణి అవతరిస్తుందో ఆ వ్యక్తి యొక్క సంకల్పం, పట్టుదల ఎంత ఎక్కువగా ఉంటుందో, దైవవాణి కూడ ఆదే స్థాయిని కల్గి ఉంటుంది.” దైవవాణులకు కూడ స్థాయిలు ఉంటాయనే విషయాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి.అల్లాహ్ తాలా సందేశాలకు కూడ స్థాయిలు ఉంటాయి. మరల ఇలా తెలిపారు. “ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంకల్పం, సామర్థ్యం మరియు పట్టుదల చాలా గొప్పది కాబట్టి, వారి (స)పై అవతరించిన దైవవాణి కూడా అదే ఉన్నత స్థాయిని కలిగి ఉంది. మరెవ్వరూ అట్టి స్థాయి సంకల్పం మరియు ధైర్యంను పొందలేరు. ” (మాల్ఫుజాత్, వాల్యూం. 3, పేజి 57, ఎడిషన్ 1984)

మరల వారు (అ) ఇలా తెలిపారు. “అయితే పవిత్ర ఖురాన్ యొక్క పరిది చాలా విస్తృతమైనది. ప్రళయ దినము వరకు, ఇది మారని చట్టంగా ఉంటుంది, ప్రతి యుగానికి, ప్రతి జాతిప్రజలందరికీ సేవ చేస్తుంది. అలాగే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: వ ఇన్ మ్మిన్ షైయిన్ ఇల్లా ఇందనా ఖజాఇనుహు వమా నునజ్జిలుహూ ఇల్లా బిఖదిరిన్ మ్మఅలూమిన్ (అల్ హజర్:22) అర్థం, మేము నిర్ణీత పరిది వరకు మా ఖజానాలను బహిర్గతం చేస్తాము ” మరల ఇలా తెలిపారు. “ ఇంజీల్ కొంత సమయానికి పరిమితం చేయబడింది – దాని మొత్తం బోధనను ఒక పేజీలో సంగ్రహించవచ్చు. కాని ఖుర్ఆన్‌కరీం అన్ని కాలములను సంస్కరించవలసి ఉన్నది.” అన్ని కాలముల ప్రజలను సంస్కరించవలసి ఉన్నది. “ఖురాన్ యొక్క లక్ష్యం మానవజాతిని జంతు స్థితి నుండి మానవ స్థితికి మార్చడం, ఆపై మంచి మర్యాదలను పెంపొందించడం ద్వారా మానవులను నాగరిక వ్యక్తులుగా తయారు చేయడం, తద్వారా షరియా మరియు దాని ఆదేశాల ప్రకారం పని చేయడం వంటి పరివర్తనను తీసుకురావచ్చు. ఆ తరువాత దైవభక్తిగల వ్యక్తులుగా తయారు చేయడం. ఈ పదాలు క్లుప్తంగా ఉంటాయి, కానీ అవి వేలకొద్దీ కోణాలను కలిగి ఉంటాయి. యూదులు, ప్రకృతివాదులు, అగ్ని ఆరాధకులు మరియు ఇతర జాతులన్నియు చెడు పద్ధతులలో మునిగిపోయారు కాబట్టి, ఈ కారణంగానే అల్లాహ్ సూచన మేరకు (మరియు ఆయన ప్రసాదించిన జ్ఞానం ప్రకారం), ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలందరినీ ఉద్దేశించి ఇలా అన్నారు: యా అయ్యు హన్నాసు ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅన్ (ఆరాఫ్:159) (“ఓ మానవాళి! నిజంగా నేను మీ అందరికీ అల్లాహ్ తరఫు నుంచి వచ్చిన సందేశహరుడిని” అని చెప్పండి. కాబట్టి పవిత్ర ఖురాన్ వివిధ సమయాలలో స్థాపించబడిన బోధనలన్నింటినీ తనలో తాను సేకరించుకోవడం మరియు అనేక ప్రవక్తల ద్వారా ఆకాశం నుండి వివిధ సమయాల్లో ప్రపంచ ప్రజలకు తెలియజేయబడిన అన్ని సత్యాలను కలిగి ఉండటం అవసరం.” మరో మాటలో చెప్పాలంటే, పవిత్ర ఖురాన్ వారి కాలానికి అనుగుణంగా పంపబడిన మునుపటి బోధనలను కూడా కలిగి ఉంది. మరల ఇలా తెలిపారు. “పవిత్ర ఖురాన్ మొత్తం మానవాళిని దృష్టిలో ఉంచుకుంది, నిర్దిష్ట ప్రజలు, దేశం లేదా యుగం కాదు. మరోవైపు, ఇంజీల్ దృష్టి ఒక నిర్దిష్ట జాతి వరకే పరిమితమై ఉంది మరియు అందుకే మసీహ్ అలైహిస్సలాం పదే పదే ఇలా అన్నారు: ‘నేను ఇజ్రాయెల్ యొక్క తప్పిపోయిన తెగలను వెతుక్కుంటూ వచ్చాను”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 86, ఎడిషన్ 1984)

ఈ విధంగా, ‘నేను యావత్ ప్రపంచానికి అల్లాహ్ యొక్క ప్రవక్తను’ అని దైవ ఆజ్ఞకు అనుగుణంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటన చేయడం, పవిత్ర ఖురాన్ మొత్తం ప్రపంచానికి మార్గదర్శకమని రుజువు చేస్తుంది. గత జాతులకు వారి స్థితిగతులకు అనుకూలంగా వారికి బోధిస్తుంది. రాబోవు జాతుల వారికి కూడ వారి స్థితిగతులకు అనుకూలంగా బోధనలను కల్గియున్నది. ఇదే ఒక శాశ్వతమైన ధర్మశాస్త్రము. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఈ ధర్మశాస్త్రము కాకుండా మరే ధర్మశాస్త్రము అవతరించలేదు.

ఖుర్ఆన్ షరీఫ్ అన్ని బోధనల సారాంశాన్ని కల్గియున్న ఒక ఖజాన అనే విషయాన్ని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు: “పవిత్ర ఖురాన్ వివేకవంతమైన మరియు శాశ్వతమైన ధర్మ శాస్త్రం. మరియు అన్ని బోధనల నిధి. మరియు ఈ పద్ధతిలో, పవిత్ర ఖురాన్ యొక్క మొదటి అద్భుతం దాని బోధనల యొక్క అద్భుతమైన స్థాయి. అప్పుడు, పవిత్ర ఖురాన్ యొక్క రెండవ అద్భుతం దాని గొప్ప భవిష్యవాణులు. ఉదాహరణకు, సూరా అల్-ఫాతిహా, సూరా అత్-తహ్రీమ్ మరియు సూరా అన్-నూర్‌లో ఇటువంటి గొప్ప మరియు అద్భుతమైన భవిష్యవాణులు ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మక్కా జీవితం మొత్తం భవిష్యవాణులతో నిండి ఉంది. ఒక పండితుడు భగవంతుని పట్ల భయభక్తులు కలిగి ఉండి దాని గురించి ఆలోచిస్తే, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అగోచర జ్ఞానాన్ని ఎంత మేరకు అందించారో వారికి తెలుస్తుంది.ఆ సమయంలో జాతులన్ని హుజూర్ (స)కు వ్యతిరేకముగా ఉన్నాయా?. ఏ ఒక్క సానుభూతి పరుడు, సహాయకుడు కూడ లేకుండెనా?. సయూహ్‌జముల్ జమ్‌ఉ యువల్లూన ద్దుబుర (అల్ ఖమర్: 46) అని పేర్కొనడం సాధారణమైన విషయమా?. “ సాధానల పరంగా వారందరు నాశనం చేయబడుతారు అని ఫత్వా ఇవ్వడం జరుగుతుంది. ” ఒకవేళ ఇలాంటి సామాగ్రి ఉన్నచో వారిని నాశనం చేయవచ్చుని అని భావించవచ్చును. “ కాని హుజూర్ (స) నిస్సహాయ స్థితిలో తమ విజయాన్నిగూర్చి, శత్రువుల పరాజయంను గూర్చి, వారి ఆకాంక్ష నెరవేరకపోవడంను గూర్చి భవిష్యవాణి చేస్తున్నారు. చివరి అలాగే వెలుగులోకి వచ్చింది. ”

పవిత్ర ఖురాన్‌లో ప్రస్తావించబడిన ఈ భవిష్యవాణి హుజూర్ సల్లల్లాహు అలైహివసల్లం మక్కాలో ఉన్నప్పుడు అవతరించింది. అది కూడా ప్రారంభ కాలంలో. ఆ సమయంలో హుజూర్ (స) మక్కాలో చాలా నిస్సహాయ స్థితిలో బలహీన స్థితిలో ఉన్నారు. అయినప్పుడు మరి ఈ భవిష్యవాణి ఎలా పూర్తి గావించబడింది. ఈ భవిష్యవాణిని అహజాబ్ యుద్ధమునకు మరియు ఇతర యుద్ధాలకు ప్రత్యేకించి : అవిశ్వాసుల శక్తివంతమైన సైన్యం ముసల్మానులకు భయపడి పారిపోయిన యుద్ధాలకు కూడ ఆపాదించబడడాన్ని మనం సర్వసాధారణముగానే చూస్తుంటాము. మరల వారు (అ) ఇలా తెలిపారు. “ 1,300 సంవత్సరాల తరువాత స్థాపించబడబోయే సమాజంను గూర్చి మరియు ఆ

కాలపు సంకేతాలు మరియు చిహ్నాలను సంబంధించిన భవిష్యవాణులు కూడ ఎంతో వైభవాన్ని, అసాధారణ తత్వాన్ని కల్గియున్నాయి. ” అనగా మసీహ్ మసీహ్ మౌవూద్ (అ) కాలమును గూర్చిన భవిష్యవాణులు. మరల ఇలా తెలిపారు. చాలా వైభవంతమైన భవిష్యవాణులు. వాటిలో చాల భవిష్యవాణులను గూర్చి నేటికి ఎంత వైభవముగా పూర్తిగావించ బడుతున్నాయో నేను గత జుమా ప్రసంగాలలో తెలియజేశాను. మరల ఇలా తెలిపారు. “ ప్రపంచానికి చెందిన మరొక దైవగ్రంథం నుండి ఇలాంటి భవిష్యవాణులను చూపించండి. మసీహ్ భవిష్యవాణులు ఇందుకు పోటిగా నిలువగలవా?.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 43-44 ఎడిషన్ 1984)

మరల పవిత్ర ఖురాన్ యొక్క శ్రేష్ఠత గురించి, దాని ప్రతి ఆజ్ఞ ప్రయోజనం మరియు జ్ఞానంతో నిండి ఉందనే విషయాన్ని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు:“వాస్తవానికి, ఖురాన్ బోధన యొక్క ప్రత్యేకత ఏమిటంటే దాని ప్రతి ఆజ్ఞ ముఅల్లల్ బిఅఘ్‌రాజ్ వమసాలిహ్ లా ఉన్నది. అనగా ఉద్దేశ్యం విజ్ఞతతో నిండియున్నది. ఈ కారణంగానే పవిత్ర ఖురాన్ హేతువు, అవగాహన, ఆలోచన, తెలివి మరియు విశ్వాసం లను ఉపయోగించుకోవాలని అన్ని చోట్లా ఉద్ఘాటిస్తుంది.” వివేకం మరియు విజ్ఞతతో పని చేయుము, విశ్వాసంతో పని చేయుము. విశ్వాసం తప్పనిసరి అని బోధిస్తుంది. “ ఖురాన్ మరియు ఇతర గ్రంథాల మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఏమిటంటే, హేతుబద్ధత మరియు ప్రతిబింబం యొక్క భారీ మరియు అనియంత్రిత విమర్శలకు వ్యతిరేకంగా మరే ఇతర గ్రంథం దాని బోధనలను ఉంచడానికి సాహసించలేదు.”

హుజూర్ (అ) ఇంజీల్‌ను ఉదాహరిస్తూ ఇలా తెలిపారు. “ఇంజీల్ బోధనలు వివేకత దృష్ట్యా అమోఘయోగ్యం కావని గ్రహించిన ఇంజీల్ మోసపూరిత అనుచరులు మరియు దాని మద్దతుదారులు మానవ మేధస్సు ఆ బోధనల ఆంతర్యములను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించకూడదని ఎంతో తెలివిగా తమ సిద్ధాంతాలలో త్రైత్రిక మరియు పాపపరిహారపు సిద్ధాంతాలను ప్రవేశింపజేశారు. ” అవి చాలా ఆంతర్యముగల బోధనలు వాటి ఆంతర్యమును మీరు అర్థం చేసుకోలేరు గనుక మీకు చెప్పిన దానిని విశ్వసించండి అని చెబుతుంటారు. “ కాని ఇందుకు భిన్నముగా పవిత్ర ఖుర్ఆన్ ఇన్న ఫీ ఖల్‌ఖిస్సమావాతి వల్ అర్‌జి వఖ్‌తిలాఫి ల్లైయిలి వన్నహారి ల ఆయాతిన్ ల్లి ఉలిల్ అల్‌బాబ్. అల్లజీన యజ్‌కురూనల్లాహ (ఆలే ఇమ్రాన్: 191-192) అనగా భూమ్యాకాశముల యొక్క సృష్టి మరియు రాత్రి మరియు పగలు యొక్క ప్రత్యామ్నాయం, తెలివైన వారికి అల్లాహ్ యొక్క ఉనికిని స్పష్టముగా తెలియజేస్తాయి. ఇస్లాం మతం ప్రజలనుఇస్లాం వైపు ఆహ్వానిస్తుంది. జ్ఞానులు తమ మనస్సును, బుద్ధిని ఉపయోగించాలని ఈ సూక్తి స్పష్టంగా ఆదేశిస్తుంది.” (మాల్ఫుజాత్ సంపుటి 1, పేజీలు. 60-61, ఎడిషన్ 1984)

మరల పవిత్ర ఖురాన్ భద్రపరచబడిన ఒక పుస్తకం మరియు పవిత్ర ఖురాన్ బోధనలకు సృష్టి ధర్మం కూడ సాక్ష్యంగా ఉంది అనే వాస్తవాన్ని వివరిస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

“సర్వశక్తిమంతుడైన అల్లా ఇలా పేర్కొన్నాడు: ఇన్నహు లఖుర్ఆన్ కరీమ్ ఫీ కితాబిన్ మక్‌నూనిన్ ల్లా యమస్సుహూ ఇల్లల్ ముతహర్రూన్ (వాఖిఅ: 78-80) ‘ఇది నిజంగా ఒక గొప్ప ఖురాన్, బాగా సంరక్షించబడిన పుస్తకంఇది, అనగా ఇందులో సంరక్షించబడిన అంశాలు గలవు. పవిత్రులు తప్ప మరెవరు కూడ ఈ గ్రంథమును తాకలేరు. “అనగా ఖురాన్ మొత్తం సృష్టి ధర్మపు యొక్క పటిష్టమైన చట్టంలో భద్రపరచబడిందని అర్థం. ఖుర్ఆన్ కరీం సంరక్షించబడిన గ్రంథములో ఉన్నది అనే వాక్యానికి అర్థంను చూసినచో ఇది కేవలం కాగితాలకే పరిమితం కాకుండా అది సంరక్షించబడిన మరొక గ్రంథములో కూడ భద్రపర్చబడి యున్నది. దానినే మానవ స్వభావం అంటారు. మరో మాటలో చెప్పాలంటే, ఖురాన్ బోధనలన్నింటికి సృష్టి ధర్మానికి చెందిన అణువణువు సాక్ష్యాన్ని ఇస్తుంటాయి. ఖుర్ఆన్ బోధనలు మరియు శుభములు తుడిచిపోవడానికి కథలు, గాథలు కావు. ”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 64-65, ఎడిషన్ 1984)

దానిని అర్థం చేసుకుని అమలు చేసేవాడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహాన్ని పొందుతాడు. ఏది ఏమైనప్పటికీ, దాని రహస్యాలు మరియు దాని ఆంతర్యాలు పవిత్రులపైనే తెరుచుకుంటాయని గుర్తుంచుకోవాలి ఇందుకోసం పావనుల సాన్నిహిత్యంను అనుసరించడం కూడ చాలా ముఖ్యం. నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక్కరే అల్లాహ్ తాలాతో పొందిన విజ్ఞానంతో ప్రయోజనం పొందారు. కావున వారు అందించిన బోధనలను మనం చదవాలి, అర్థం చేసుకోవాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బోధనలను అనుసరించి ఉన్నటు వంటి వివరణలే తరువాత కాలంలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ లిటరేచర్‌లో ప్రస్తావించడం జరిగింది.

పవిత్ర ఖురాన్‌ను “రిమైండర్” అని కూడా ఎందుకు పిలుస్తారో వివరిస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు: ‘ ఖురాన్‌కు ‘ది రిమైండర్’ (అద్-ధిక్ర్) అని ఎలా పేరు పెట్టబడింది. ఎందుకంటే ఇది మానవాళి లోపల ఉన్న చట్టాన్ని గుర్తు చేస్తుంది.”మరల ఇలా పేర్కొన్నాడు. “.....ఖురాన్ కొత్త చట్టాన్ని తీసుకురాలేదు, కానీ మనిషిలో వివిధ శక్తుల రూపంలో ఉన్న అంతర్గత చట్టాన్ని గుర్తు చేస్తుంది. సహనం, దయ, శౌర్యం, పరాక్రమం, కోపం, సంతృప్తి మొదలైనవి ఉన్నాయి. అందుకే, ఖురాన్ మనలోని స్వభావాన్ని గుర్తు చేసింది. మహోన్నతుడైన అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: ఫి కితాబిన్ మ్మక్‌నూన్ (వాఖియా:79) అనగా మరో మాటలో చెప్పాలంటే, మానవ స్వభావంలో దాగిఉన్న ధర్మశాస్త్రం ఇది. ఈ గ్రంథాన్ని ప్రతి ఒక్కరు గ్రహించలేరు. కావున ఆ విషయాన్ని గుర్తుకు చేస్తుంది. కావున ఈ దృష్టితో కూడ మనం ఖుర్ఆన్‌ను పారాయణం చేయాలి. ఖుర్ఆన్ షరీఫ్ సహజమైన మానవ లక్షణాలను స్వభావరీత్య సరైన మార్గములలో నడిపిస్తుంది. నేటి కాలంలో మానవులు ఈ నిజమైన స్వభావాన్ని నుండి దూరమవుతున్నారు కావున ఖుర్ఆన్ షరీఫ్ వాటిని బయటికి తీసి విశదీకరిస్తుంది. దూరమవుతున్నారు కావునే నేటి కాలంలో అనైతిక, అసహజమైన చట్టాలను తయారు చేయడానికి ఎక్కువ ఆసక్తిని చూపడాన్ని మనం చూస్తున్నాము. ప్రజలు మానవ స్వభావాన్ని వక్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు, ఖురాన్ బోధనలను పరిశీలించండి. వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. ఆ బోధనలను అనుసరించడం వలన అవి మానవ స్వభావం అత్యున్నత స్థాయిని సాధించడానికి వీలు కల్పిస్తాయి. కాబట్టి, దాని గురించి ఆలోచించడం చాలా ముఖ్యం మరియు మనం కోణంలో కూడ పవిత్ర ఖురాన్‌ను చదివి అర్థం చేసుకోవాలి. అప్పుడే స్వేచ్ఛ స్వాతంత్ర్యం అనే పేరుతో యువకులు మరియు వృద్ధుల మనస్సులను విషపూరితం చేసే పరిస్థితుల నుండి మనలను మనం రక్షించుకోగలుగుతాము. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలు పాఠశాల నుండి నేర్చుకునే విషయాలకు ఎలా స్పందించాలి? అని అడుగుతారు. ఒకవేళ మనం శ్రద్ధతో పవిత్ర ఖురాన్‌ను పారాయణం చేసినచో, విశ్లేషణలను చదివినచో, జమాఅత్ లిటరేచర్‌ను నిశితంగా చదివినచో అప్పుడే తల్లి దండ్రులు పిల్లలకు ఖుర్ఆన్ బోధనల ప్రకారం సమాధానం ఇవ్వగల్గుతారు.

మరల ఇలా తెలిపారు: “ ‘ ఈ కారణం చేతనే ఈ గ్రంథానికి జికర్ అని పేరు పెట్టారు, తద్వారా ఈ గ్రంథాన్ని పఠించినప్పుడు, ఈ గ్రంథము అంతర్గత, ఆధ్యాత్మిక సామర్థ్యాలను మరియు దైవం నుండి మనిషిలో అమర్చబడిన హృదయ కాంతిని ప్రజ్వరిల్లింప జేస్తుంది. మొత్తానికి అల్లాహ్ తాలా ఈ ఖుర్ఆన్ గ్రంథాన్ని అవతరింపజేసి స్వయముగా ఒకఆధ్యాత్మిక అద్భుతాన్ని వ్యక్తపరిచాడు ” పదే పదే పారాయణం చేయడం వలన ఆ గ్రంథము మనకు ఆయా విషయాలను గుర్తుకు చేస్తుంది. “ తద్వారా మానవునికి తెలియని వాస్తవాలు, ఆధ్యాత్మిక మహత్యములు, సరైన బోధనలను సమగ్రంగా తెలసుకోగలుగుతాడు. కాని హుదన్ ల్లిల్ ముత్తఖీన్ (బఖ్రాహ్: 3)లో పేర్కొనబడిన ఖుర్ఆన్ ముఖ్యోద్దేశాన్ని వదిలిపెట్టి ప్రజలు ఖుర్ఆన్‌ను కేవలం కొన్ని కథలు మరియు గాథల కూర్పుగా భావించసాగారు. ఎంతో నిర్లక్ష్యంతో, స్వార్థబుద్ధితో అరబ్‌కు చెందిన అన్యారాధుల వలే అసాతీరుల్ అవ్వలీన్ అని పేర్కొంటూ దాటవేస్తున్నారు. మరల ఇలా తెలిపారు. “ ప్రపంచం నుండి కనుమరుగఖు అయినా సత్యాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు పవిత్ర ఖుర్ఆన్ అవతరణల కాలంలో గుర్తు చేయడం జరిగింది. కాని నేడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిన ఆ కాలం అనగా ప్రజలు ఖుర్ఆన్‌ను పఠిస్తారు కాని వారి గొంతుల నుండి భావాలు క్రిందికి జారవు అనే కాలం వచ్చింది. ” నేడు మనం ఈ పరిస్థితులనే చూస్తున్నాము. అసంఖ్యాకులైన ఖారిలున్నారు.. అసంఖ్యాకులైన ప్రజలు పారయణం చేస్తున్నారు. కాని ఆచరించడం లేదు. మరల ఇలా తెలిపారు. “ప్రజలు ఎంతో శ్రావ్యముగా, మధురముగా ఖుర్ఆన్‌ను పారాయణం చేయడాన్ని నీవు కూడ నీ కన్నులతోచూస్తున్నావు. కాని భావాలు మాత్రం వారి గొంతులు దిగడం లేదు. ” ఆచరించడం లేదు. ఈకారణం చేతనే జికర్ అనే రెండవ పేరు ఉన్నటు వంటి ఈ పవిత్ర ఖురాన్, ప్రారంభ కాలంలో మనిషిలోని దాగిన మరియు మరచిపోయిన సత్యాలు మరియు సహజమైన లక్షణాలను గుర్తు చేయడానికి వచ్చింది. ఉన్నతుడైన అల్లాహ్ చేసిన దృఢమైన వాగ్దాన వెలుగులో, అంటే, ఇన్నా లహు లహూఫిజూన్ (హజర్:10) నేటి యుగంలో కూడా, ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం (జుమా:4) సూక్తికి అనుగుణంగా వాగ్దానం చేయబడిన ఒక ధార్మిక పండితుడు దైవం నుండి మీ వద్దకు వచ్చాడు. అతడే ఇప్పుడు మీతో మాట్లాడుతున్నాడు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 60, ఎడిషన్ 1988) తమను ఉద్దేశించి ప్రస్తావించుచున్నారు. ముసల్మానులు అర్తం చేసుకున్నచో ఎంత బాగుండునో. అల్లాహ్ తాలా అవతరింపజేసిన వ్యక్తి పిలుపును ఆలకించినచో ఎంత బాగుండునో. తమను తాము పరిశీలించుకోవాలి. కాలపు అవసరాలను దృష్టియందుంచుకోవాలి. ముసల్మానుల సాధారణ పరిస్థితులను చూడాలి. అంతేగాని కేవలం బహిరంగముగా ఫత్వాలు జారి చేసి ఇస్లాంకు తలవంపులు రాకుండా ప్రయత్నించాలి. వారు పవిత్ర ఖురాన్ యొక్క వాస్తవికతను అర్థం చేసుకోవాలి. అహ్మదీయులుగా, పవిత్ర ఖురాన్‌లోని బోధనల యొక్క వాస్తవికతలను మరియు వాటిని అమలు చేయడానికి మనం తీసుకున్న చర్యలు లేదా ప్రస్తుతం మనం తీసుకుంటున్న చర్యలను మనం ఏ స్థాయిలో అర్థం చేసుకున్నావెూ నిరంతరం మనల్ని మనం విశ్లేషించుకోవాలి.

మరల పవిత్ర ఖురాన్ నిజమైన జ్ఞానాన్ని గుర్తించడంలో సహాయం చేస్తుందని వివరిస్తూ, హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు: “ప్రజలు తనకు భయపడాలని అల్లాహ్ కోరుకున్నట్లే, ప్రజలు విజ్ఞానంతో జ్ఞానోదయం పొందాలని కూడా అతడు కోరుకుంటున్నాడు. ” కేవలం భయం మాత్రమే కాదు వారు విజ్ఞానం యొక్క కాంతిని పెంపొందించుకోవాలని చూస్తున్నాడు. “ తద్వారా దాని మద్దతుతో వారు దైవిక అంతర్దృష్టి యొక్క స్థాయిలను అదిరోహించగలరు. ” ఎందుకు పెంపొందించుకోవాలంటే, విజ్ఞతను పెంచుకోవాలి. ఆలోచన విధానాలను విస్తృత పర్చుకోవాలి. “ఎందుకనగా సత్య విజ్ఞానంను నేర్చుకోవడం వలన ఒక వైపు, దేవుని పట్ల నిజమైన భయాన్ని కలిగించుకోవడమే కాకుండా, మరోవైపు అట్టి విజ్ఞానం ద్వారా దైవారాధన కూడ జనిస్తుంది. ”ఒక విశ్వాసి ఇలా ఆలోచించినప్పుడు మరియు పవిత్ర ఖురాన్ శ్రద్ధతో పారాయణం చేసినచో, ప్రాపంచిక విజ్ఞానంను నేర్చుకొని దానిని ఖుర్ఆన్ బోధనలకు అనుగుణంగా పరిశీలించి చూసినచో సత్యపరిజ్ఞానం తెలుస్తుంది. దేవుని పట్ల భయం కల్గుతుంది. ధైవభీతి కూడ ఏర్పడుతుంది. మరల ఇలా తెలిపారు. అయితే “ కొంతమంది దురదృష్టవంతులు ఉన్నారు, వారు జ్ఞానంలో మునిగిపోతారు, వారు దైవిక శాసనం మరియు విధిని దృష్టిలో ఉంచుకుని, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్కఉనికిని అనుమానించడం ప్రారంభిస్తారు. దైవిక శాసనం మరియు విధిపై ఆధారపడిన మరికొందరు జ్ఞాన సముపార్జనను పూర్తిగా వదులుకుంటారు.”కొందరు ప్రాపంచిక జ్ఞానం పేరుతో మరియు నూతన పరిశోధనల

పేరుతో సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను మరచిపోతారు, మరి కొందరు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపుకు రావాలనే పేరుతో, వారు జ్ఞానాన్ని పొందడంలో విసిగిపోయి, దానిని తప్పుగా భావించి, దానిని వదిలివేస్తారు. మరల ఇలా తెలిపారు.

"అయితే, పవిత్ర ఖురాన్ రెండు అంశాలను బోధించింది మరియు దానిని సంపూర్ణంగా వివరించింది. పవిత్ర ఖురాన్ ప్రజలకు నిజమైన జ్ఞానంతో పరిచయం చేయాలని ఎందుకు కోరుకుంటుంది అనగా దాని ద్వారా దేవుని పట్ల భయాన్ని కలిగిస్తుంది. ఒక వ్యక్తి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ఎంతగా అవగాహనను పెంచుకుంటాడో, అంతే స్థాయిలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ గొప్పతనం మరియు ప్రేమాభిమానాలు జనిస్తుంటాయి. వారిలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను విశ్వసించు మరియు నమ్మునట్టి లక్షణాలను అభివృద్ధి చేయడంకోసం మరియు అల్లాహ్ ప్రీతికి అనుగుణముగా ఉంటూ మోక్షం యొక్క ప్రాథమిక ప్రయోజనం మరియు లక్ష్యమైన నిజమైన సంతృప్తి, మనశ్శాంతిని పొందడం కోసం మానవున్ని దైవిక శాసనం మరియు విధికి లోబడి ఉండమని బోధించడం జరుగుతుంది. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 223-224, ఎడిషన్ 1984)

మరల ఇలా తెలిపారు: "అల్లాహ్ ఈ సమాజానికి సత్యపరిజ్ఞానానికి మూలము మరియు మూలాధారమైన పవిత్ర ఖురాన్‌ను అనుగ్రహించాడు. కేవలం పవిత్ర ఖుర్ఆన్‌లో పొందుపర్చబడిన మరియు ధర్మనిష్టాపరతతో, దైవభీతితో లభ్యమయ్యే దైవిక సత్యాలను మరియు అంతర్దృష్టులను సాధించువ్యక్తికి ఇస్రాయీలీల ప్రవక్తలకు పోలిన విజ్ఞానం లభిస్తుంది. "ఒక వ్యక్తికి అందించిన ఆయుధాన్ని అతడు ఉపయోగించకపోతే, అది ఆ వ్యక్తి యొక్క తప్పుఅవుతుంది కాని ఆయుధం యొక్క తప్పు కాదు. ప్రస్తుతం ప్రపంచ స్థితి కూడ ఇలాగే ఉన్నది. అన్ని రకాల తప్పు ద్రోవల నుండి కాపాడునట్టి, అన్ని రకాల అంధాకారముల నుండి బయటికి తీసుకవచ్చే ఖుర్ఆన్ వంటి అసాధారణమైన అనుగ్రహం ఉన్నప్పటికి ముసల్మానులు దానిని వదిలి వేశారు. ఖుర్ఆన్ కరీం యొక్క పవిత్ర బోధనలను గూర్చి పట్టించుకోవడం లేదు. ఫలితంగా, వారు ఇస్లాం నుండి పూర్తిగా దూరమయ్యారు. (మాల్ఫుజాత్, సంపుటి. 1, పేజి 349, ఎడిషన్ 1984)

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ముసల్మానులు ఖుర్ఆన్ కరీం యొక్క వైభవోపేతమైన బోధనల నుండి దూరంగా వెళ్ళి కేవలం పేరుకు మాత్రమే ముసల్మానులుగా మిగిలిపోయారు. అనేక సందర్భాలలో ప్రజలు సోషల్ మీడియాలో చిన్న వీడియో క్లిప్‌లను పోస్ట్ చేస్తారు. ఇస్లాం యొక్క ప్రాథమిక బోధనలు మరియు చరిత్ర గురించి వారికి ఏమాత్రం తెలియదనే వాస్తవాన్ని ఈ చిన్న ఇంటర్వ్యూలు తెలియజేస్తుంటాయి. కేవలం మౌల్వీల పిలుపు మేరకు ప్రవక్తుత్వ సంరక్షణ పేరుతో, ఖురాన్ మరియు సహచరుల గౌరవార్థం అహ్మదీయ సమాజానికి హాని కలిగించడానికి ప్రయత్నిస్తుంటారు. బంగ్లాదేశ్ నుండి ఒకరు నాకు ఇలా వ్రాశారు. ఉరేగింపులు జరుగుతున్నప్పుడు, ప్రజలు వారిపై దాడి చేసినప్పుడు, వారిలో ఒక బాలుడు లేచి నిలబడి రాళ్లు విసురుతున్నాడు. నీవు ఏమి చేస్తున్నావు? ఖుర్ఆన్‌లో ఇలా వ్రాసి ఉన్నదా? ఇదేనా ఇస్లామీయ బోధనలు? ఇలా చేయమని ఎక్కడ వ్రాసి ఉన్నది? చెప్పండి. మేము కూడ కలిమాను పఠిస్తాము కదా! మన ఒక అహ్మదీయుడు అతనిని అడుగగా, వెంటనే ఆ బాలుడు ఆ రాళ్ళ అక్కడే వదిలేసి వెళ్ళాడు. మౌల్వీలు ఇలా వారిని ఉద్రేక పరుస్తుంటారు, వారి ప్రేరరణకు అనుకూలంగా ముసల్మానులు నడుస్తున్నారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ దుర్మార్గుల చెడు నుండి మనలను రక్షించుగాక! ఈ రంజాన్ సమయంలో మరియు అది గడిచిన తర్వాత కూడా పవిత్ర ఖురాన్‌ను అర్థం చేసుకోను, నేర్చుకునేందుకు మరియు ఆచరించు భాగ్యమును కల్గించుగాకా!. చేయగలడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రపంచంలో ఉన్న దుష్ప్రవర్తన నుండి కూడ మనలను రక్షించుగాక.!

నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా రంజాన్ సమయంలో ప్రార్థనలపై మీరు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అన్ని ప్రదేశాలలో ఉన్న ప్రతి అహ్మదీని హాని నుండి రక్షించుగాక! సంస్కరణకు అయోగ్యులైన వారికి తగిన గుణపాఠంను నేర్పించుగాకా!. తద్వారా ఇతరులు అల్లాహ్ ఆజ్ఞలను అనుసరించగలిగేలా సిద్ధమవుదురు గాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యుద్ధ విపత్తును నివారించాలని మీరు ప్రపంచం మొత్తం కోసం దుఆలు చేయండి. కూడా ప్రార్థించాలి.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించాలను కుంటున్నాను. వారిలో మొదటి వారు మన ఒక మురబ్బి గారు, ముబల్లిఘ్ గారు. ఎంతో విధేయతతో తమ జీవిత అంకితపు వాగ్దానమును నెరవేర్చినారు. ఎంతో వినమ్రత గల మానవులు. చాలా కాలం వరకు వారికి సేవ చేయు భాగ్యము లభించినది. వారు సేవ చేయు హక్కును నెరవేర్చినారు.

వారి పేరు మునవ్వర్ అహ్మద్ ఖుర్షీద్ సాహిబ్, వారు పశ్చిమ ఆఫ్రికాలో మిషనరీగా పనిచేశారు. కొద్ది రోజుల క్రితం వారు కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తాత గారైన హజ్రత్ మియాన్ అబ్దుల్ కరీం సాహిబ్ గారి ద్వారా చేరుకున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1903లో కరమ్ దిన్ కోర్టు కేసు కోసం జీలం వచ్చినప్పుడు వారి

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

తాతగారు బైఅత్ చేశారు. మౌల్వీ ఖుర్షీద్ అహ్మద్ గారి తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలందరూ అనారోగ్యంతో చనిపోయేవారు. ఈ క్రమంలోనే మౌల్వీ ఖుర్షీద్ అహ్మద్ గారు జన్మించినప్పుడు,వారు కూడా అనారోగ్యానికి గురయ్యారు. బ్రతుకుతారు అనే ఆశ లేకుండెను. కాబట్టి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సహచరుడైన వారి తాత మియాఁ అబ్దుల్ కరీమ్ సాహిబ్, ఆ బాలుడిని దేవుని మార్గంలో అంకితం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఒకవేళ దేవునికి ఈ బాలుని అవసరం ఉన్నచో అతడే స్వయముగా కాపాడుకొంటాడు అని భావించారు. అదే సందర్భంలో, దూరంగా ఉన్న గ్రామంలో నివసించే ఒక వైద్యుడు వారి గ్రామానికి వచ్చాడు. అతను చికిత్స చేశాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అద్భుతంగా ఆ బాలుడికి స్వస్థతను చేకూర్చినాడు. వారి మామగారైన ముహమ్మద్ ఖాన్ దర్వేష్ సాహిబ్ కూడా వారిని గురించి ఒక కల చూశారు, వారు ఎత్తైన మరియు అద్భుతమైన మినార్ మీద నిలబడి ఉన్నాడు. వారు అహ్మదీయత్ మినార్‌ను ఇంకా గొప్పగా ప్రకాశవంతం చేస్తారని చెప్పడం జరిగింది. మరియు అహ్మదియ్యత్‌కు చాలా గొప్ప సేవలను అందిస్తానని కూడ చెప్పడం జరిగింది. అల్లాహ్ తాలా వారికి ఆ భాగ్యాన్ని కల్పించాడు.

జామియా నుండి పట్టా పొందిన తరువాత, వారు కొద్దికాలం పాటు పాకిస్తాన్‌లో ఉన్నారు. ఆ తర్వాత 1983లో, వారు ఆఫ్రికాకు వెళ్లి గాంబియా, సెనెగల్ మొదలైన వాటిలో ఎక్కువ కాలం పనిచేశారు. వారు గాంబియా మరియు సెనెగల్‌లలో అమీర్ జమాత్ గా పనిచేసే అవకాశం కూడా పొందారు. 2005లో, అనారోగ్యం కారణంగా, వారు ఇక్కడికి యు.కే కు వచ్చారు. సెనెగల్‌లో మరొక మిషనరీని నియమించి పరిపాలన కొనసాగించే వరకు వారు ఇక్కడి నుండే సెనేగాల్ జమాత్ పరిపాలనను కొనసాగించారు. ఈ క్రమంలోనే వారు 2008 నుండి 2012 వరకు జామియా అహ్మదీయా యు.కే లో ప్రొఫెసర్‌గా కూడా సేవలందించే అవకాశంను పొందారు. వారికి ఎక్కడ సేవ చేయు అవకాశం లభించిన చాలా అద్భుతంగా సేవలందించారు. చాలా మందిని అహ్మదీయత్ గూటికి చేర్చిన ఘనత వారిది. 40 మంది పార్లమెంటు సభ్యులు వారి ప్రయత్నాల వలనే అహ్మదీయత్‌ను స్వీకరించారు. ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకుని, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ వారికి జల్సా సలానా ప్రసంగంలో "ఫాతిహ్-ఇ-సెనెగల్" అనే బిరుదుతో సత్కరించారు. వారు దాదాపు 15 మంది అసెంబ్లీ సభ్యులను జల్సా సలానా జర్మనీకి తీసుకొచ్చారు. మిషనరీల కోసం నియమించబడిన వివిధ పామా అవార్డులలో, అబ్దుర్ రహీం నయ్యార్ అవార్డు వారికి లభించినది. నా సూచన మేరకు, వారు వివిధ సందర్భాల్లో స్పెయిన్‌ను కూడా సందర్శించారు. అక్కడ, వారు ఆఫ్రికన్ నివాసితులకు ఇస్లాంను బోధించారు. అలా వారు అద్భుతమైన పని చేశారు. వారు అక్కడ చాలా మందిని అహ్మదీయత్‌లోకి తీసుకువచ్చారు. అన్సరుల్లా యు.కే ఆధ్వర్యంలో, వారు పవిత్ర ఖురాన్‌పై ఆన్‌లైన్ విద్యా తరగతులను కూడా నిర్వహించారు. తన తుదిశ్వాస వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగించాడు. వారికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. వారి కుమారులలో ఒకరు ఇక్కడ యు.కేలో మిషనరీగా ఉన్నారు.

జామియాఅహ్మదీయా కెనడా ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న దౌద్ హనీఫ్ సాహిబ్, కూడగాంబియాలో అమీర్ జమాత్‌గా కొనసాగారు. వారు ఇలా వ్రాశారు. "1983 నుండి 1994 వరకు వారితో పాటు సేవ చేసే అవకాశం నాకు లభించింది. మిషనరీగా ఉంటూ వారు పాఠశాలలో ఇస్లామిక్ అధ్యయనాలను కూడా బోధించారు." వారు ఇంకా వ్రాశారు, "సెనెగల్‌లో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా అక్కడ ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడం అంత సులువు కాదు. చాలా కష్టంతో కూడిన పని. 1985 చివరిలో, సెనెగల్ సరిహద్దులో ఉన్న ఫరాఫెన్నీ పట్టణానికి వారు పంపబడ్డారు. అక్కడ ఉంటూ సెనెగల్‌లో అహ్మదీయత్‌ను స్థాపించు ప్రణాళికను విజయవంతం చేయడం వారి లక్ష్యం. ఇది చాలా కష్టమైన పని. సెనెగల్ ప్రభుత్వం పాకిస్థానీలకు వీసా మంజూరు చేయదు, అయినప్పటికీ, మునవ్వర్ ఖుర్షీద్ సాహిబ్‌లో ఒక గుణం ఉంది, వారు ప్రజలలో ఒకరిగా మారడంలో మరియు అద్భుతమైన రీతిలో సంబంధాలను ఏర్పరచుకోవడంలో చాలా నేర్పు గలవారు. వారికి కొద్దిగా ఫ్రెంచ్ భాష కూడా తెలుసు. అందువలన, వారిని అక్కడ నియమించినప్పుడు, వారు త్వరగానే సరిహద్దుకు చెందిన అధికారులతో సంబంధాలను ఏర్పరచుకున్నారు. ఆ సంబంధాల వలన వారు సెనెగల్‌కు వెళ్ళిరావడంను ప్రారంభించారు. అక్కడ, వారు ఒక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని ద్వారా ఫ్రెంచ్ భాషను మరింత ఎక్కువగా నేర్చుకోవడం ప్రారంభించారు. ఎందుకనగా వారు ఆ ప్రాంత స్థానిక అధికారులతో ప్రధానోపాధ్యాయులైన అబ్దుస్ సలామ్ బారీతో ఫ్రెంచ్ నేర్చుకోవడానికి అనుమతి పొందారు. మొత్తానికి ఇది వారి విజయం. అలా వారు అప్పుడప్పుడు సెనెగల్‌ను సందర్శించేవారు. ఆ తరువాత వారు గాంబియా అధికారిక వాహనాల్లో సెనెగల్‌కు వెళ్లేందుకు అనుమతించిన ప్రత్యేక పాస్‌ను పొందారు. వారు వాహనం లోపల జమాత్ లిటరేచర్‌ను తీసుకవెళ్ళేవారు. వాటి ద్వారా వారు అక్కడ ప్రచారం చేసేవారు. ఫలితముగా వారు అనేక బైఅత్‌లను చేయించగలిగారు. కావోలాక్ ప్రాంతంలో ముందు నుండే కొంతమంది అహ్మదీలు నివసిస్తున్నారు మరియు స్థానిక

| అహాదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu,***

ముబల్లిఘ్ హమీద్ ఎంబాయే సాహిబ్ కూడా ఉన్నారు. వారితో కలిసి పనిచేసి అక్కడ కొత్త జమాత్‌లను స్థాపించారు. ఆఫ్రికాలో, రోడ్లు చాలా గుంతలు గుంతలుగా ఉంటాయి. కొన్ని ప్రదేశాలలో రోడ్లు కూడా ఉండవు. అయితే మోటార్‌సైకిల్‌పై దూర ప్రాంతాలకు చేరుకునేవారు. మోటారుసైకిల్ వెళ్ళే దారులు కూడ పొదలు మరియు ముళ్ళ కంపలతో ఉండేవి. వాటి వలన వారి కాళ్ళు రక్తసిక్తమయ్యేవి. అయినప్పటికీ, వారు ఈ విషయంలో ఎటువంటి ఆందోళనకు గురికాలేదు. తమ పనిలో నిమగ్నమై ఉండేవారు.

మరల దావూద్ హనీఫ్ సాహిబ్ ఇలా వ్రాశారు, "మొదట్లో, చాలా ఇబ్బంధులు ఎదురయ్యేవి. కాబట్టి మేము తబ్లీగ్ మరియు ప్రచార కార్యక్రమాలను చాలా జాగ్రత్తగా నిర్వహించాము, తరువాత నెమ్మది నెమ్మదిగా పరిచయాలు పెరిగాయి. జమాత్‌ను ప్రజలకు పరిచయం చేయడం జరిగింది. ఇస్లాం పునరుద్ధరణ కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించారనే సందేశాన్ని ప్రజలు అందజేయడం ప్రారంభించాము. ఈ సందేశాన్ని అధికారులకు కూడా తెలియజేయడం వలన అప్పటి నుండి ం సెనెగల్‌కు వెళ్ళిరావడం చాలా సులభంగా మారింది. వారు క్రమం తప్పకుండా సెనెగల్ పర్యటనలకు వెళ్ళేవారు. అలా కయోలాక్ ప్రాంతంలోని వివిధ ప్రాంతాల్లో అనేక జమాత్‌లు స్థాపించబడ్డాయి. చాలా గ్రామాలు జమాఅత్‌లో చేరిపోయాయి. వాటి సంఖ్య పెరుగుతూనే ఉండేది. నేను మోటారు సైకిళ్లును గూర్చి ప్రస్తావించాను. కొన్ని ప్రాంతాలలో, గ్రామాలలో మోటర్ సైకిళ్ళుకూడ లభించేవి కావు. అందువలన వారు ఎండ్ల బండ్లు, గాడిదల బండ్లపై సుదూర ంగా ప్రయాణించి ఆయా గ్రామాలకు చేరుకునేవారు. నేడు కొంత మంది ముబల్లిఘ్ ఇలా వ్రాసారు. మేము నేడు ఆయా గ్రామాలను పర్యటించడం ప్రారంభించినప్పుడు మా కన్న చాలా ముందే వారి గ్రామాలను మౌల్వీ మునవ్వర్ ఖుర్షీద్ అహ్మద్ గారు పర్యటించినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. చాలా కష్టాలను ఎదుర్కొంటూ ఆయా గ్రామాలకు చేరుకునేవారు, అక్కడ బస చేసేవారు, వారికి ప్రచారం చేసేవారు. రాత్రివేళలు కూడ అక్కడి ప్రజలతో గడిపేవారు. భోజనం కూడ వారు ఉ డకబెట్టిన సజ్జలు, మొక్కజొన్నలను నోటితో కలిపి తీనేవారు. ఇది వారి ఆహారం. ఆ తరువాత ప్రచారం చేస్తూ చేస్తూ ముందుకు ప్రయాణాలను కొనసాగించేవారు. వసతి ఏర్పాట్ల గురించి వారు ఎప్పుడూ ఆలోచించలేదు, వాస్తవానికి, వారు ఎక్కడ బస చేయడానికి స్థలం దొరికితే, అక్కడే పడుకునేవారు. మరియు అందుబాటులో ఉన్నవాటిని తినేవారు. ఈ విధంగా, వారు ప్రజలలో అత్యంత ప్రాచుర్యం పొందారు మరియు తబ్లీగ్‌ను అద్భుతమైన పద్ధతిలో నిర్వహించారు.

ఫ్రెంచ్ మరియు స్పేయినింగ్ మాట్లాడే దేశాల్లో జమాత్ పురోగమిస్తున్నట్లు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మాగారు కలలో చూసినప్పుడు, మునవ్వర్ అహ్మద్ ఖుర్షీద్ సాహిబ్ తాను ఉన్న ప్రాంతాన్ని విడిచిపెట్టి సెనెగల్‌పై తన ప్రయత్నాలను కేంద్రీకరించారు. అప్పుడు వారిని అక్కడికి పంపారు. వారు అక్కడ ప్రభావవంతమైన వ్యక్తులకు మరియు పార్లమెంటు సభ్యులకు కూడా ప్రచారం చేశారు. ఫలితంగా, 14 మంది పార్లమెంటు సభ్యులు బైఅత్ చేసే అవకాశాన్ని పొందారు. ఇది జమాత్‌కు అనుకూలంగా చాలా సానుకూల ప్రభావాన్ని చూపింది మరియు జమాత్ అక్కడ దృఢంగా స్థాపించబడింది. నిజాం-ఎ-జమాత్ పరిపాలన నిర్మాణంని బలోపేతం చేయడానికి, ముఅల్లీమీన్‌ల సంఖ్యను పెంచడంతో పాటు, జమాఅత్ సభ్యులకు విద్య మరియు శిక్షణ అవసరం కూడా ఏర్పడింది. ఇది వార్షిక ప్రాతిపదికన ఈ కార్యక్రమాలు కొనసాగాయి. మౌలానా సాహిబ్ ఎంతో ధైర్యముగా ఈ కార్యక్రయాలను నిర్వహించారు. 1997లో సెనెగల్‌లో జమాత్ జాతీయ అధ్యక్షుడిగా నియమితులై చివరి వరకు ఎంతో కృషి చేశారు. వర్తమాన ఖలీఫాకు విధేయత చూపే స్ఫూర్తి వారిలో లోతుగా పాతుకుపోయిందని వారు ఇంకా రాశారు. వారు ఇక్కడకు యు.కేకు వచ్చినప్పుడు ఆ విషయాన్ని నేను కూడ గమనించాను. వారు గత పదేళ్లుగా చాలా అనారోగ్యంతో ఉన్నారు. వారు అనారోగ్యంతో ఉన్నప్పటికీ, వారికి ఏదైనా పని అప్పగించినచో వారు వెంటనే దానిని నెరవేర్చడానికి ప్రయత్నించేవారు.

వారికి తబ్లీగ్ అంటే చాలా మక్కువ. సెనెగల్‌లో మిషనరీగా సేవ చేస్తున్న వాజీహుల్లా సాహిబ్ ఇలా అన్నారు. , "నేను ఇక్కడికి వచ్చినప్పుడు మునవ్వర్ సాహిబ్ గురించి చాలా విన్నాను . నేను ఎక్కడికి వెళ్లినా అక్కడి ప్రజలు చాలా ప్రేమగా వారిని గూర్చి ప్రస్తావిస్తూ ఉండేవారు."

ప్రాంతీయ ముఅల్లీమీన్‌లు కూడా కొన్ని సంఘటనలు రాశారు. స్థానిక ముఅల్లిమ్, ముహమ్మదు తఫ్సీర్ మారా సాహిబ్ ఇలా వ్రాశారు:"నేను మునవ్వర్ అహ్మద్ ఖుర్షీద్ సాహిబ్ ద్వారా అహ్మదీయత్‌ను స్వీకరించాను. వారు నాకు చాలా మంచి బోధనలను నేర్పించారు. చాలా కష్టపడుతూ, ప్రేమతో వారు నాకు శిక్షణను ఇచ్చారు. అందుకు ఫలితంగా నేను జామియా అహ్మదీయ ఘనాలో చదువుకున్నాను. జమాత్‌కు సేవ చేసే భాగ్యము నాకు లభించింది. ఈ ముఅల్లిమ్ గారు స్వయంగా సెనెగల్ నుండి వచ్చారు మరియు ఇంకా ఇలా పేర్కొన్నారు:" వారితో కలిసి చాలా సమయం గడిపే అవకాశం నాకు లభించింది. వారు ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమను కలిగి ఉండేవారు. మరియు ఖిలాఫత్‌తో అనుబంధంగా ఉండమని వారు నాకు ప్రత్యేకంగా సలహా ఇచ్చెవారు. నేను గమనించిన మరో లక్షణం ఏమిటంటే, వారు ఎప్పుడూ తహజ్జుద్ ప్రార్థనను వదిలి పెట్టలేదు. వారు ఎల్లప్పుడూ తహజ్జుద్ నమాజు చేయమని మరియు తహజ్జుద్ నమాజులలో ఖలీఫతుల్ మసీహ్ కోసం ప్రత్యేకంగా ప్రార్థించమని కూడా మాకు సలహా ఇచ్చేవారు. ఈ ముఅల్లిమ్ సాహిబ్ ఇంకా ఇలా వ్రాశారు: "వారు చాలా నీతిమంతులు మరియు చాలా శ్రమించువారు. వారు సెనెగల్ దేశమంతటా పర్యటించారు. వారు ఎల్లప్పుడూ ప్రతి గ్రామాన్ని సందర్శించి ముహమ్మదియ్య మసీహ్ సందేశాన్ని తెలియజేయడానికి ప్రయత్నిస్తుండేవారు. మునవ్వర్ సాహిబ్ జమాత్ పనిలో నిమగ్నమై ఉన్నప్పుడు పగలు రాత్రి అనిగాని, తినడానికి, తాగడానికి ఏమీ దొరుకుతుందో లేదో అనే ఆందోళనకు గురి అయ్యేవారు కాదు. అందుకు నేనే సాక్షి. వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో చాలా సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండేవారు. దానిని ప్రతిబింబించే సంఘటనలను మేము చాలాసార్లు చూస్తాము. ముఅల్లిమ్ గారు మరల ఇలా తెలిపారు. 'ఒక సందర్భంలో, జమాత్ కార్యక్రమములో భాగంగా ప్రజలుహాజరయ్యేందుకు వెళ్లారు. అహ్మదీయుల్లో ఒకరు అనారోగ్యంతో తిరిగి వెళ్లాలనుకున్నారు. ఆ అహ్మదియ్యుడికి తిరిగి రావడానికి అనుమతి ఇవ్వబడింది, కానీ అతను బస్సు ఎక్కబోతున్నప్పుడు, మునవ్వర్ సాహిబ్ అతన్ని ఆపి, ఆ బస్సులో కూర్చోవద్దని చెప్పారు. ఆపై ఇలా అన్నారు. ఈ బస్సు ఏదో ప్రమాదానికి గురి కాబోతుందని నా మనస్సు ఎందుకో కీడుస్తుంది. ఒకవేళ అదే జరిగితే జమాఅత్ కార్యక్రమానికి వెళ్ళడం వలనే ప్రమాదానికి గురి అయ్యారని ప్రజలు మాట్లాడుకుంటారు కావున మీరు తరువాత వచ్చే బస్సులో కూర్చొమని అన్నారు. సరిగ్గా అదే జరిగింది, వారు ఎక్కకుండా ఆపిన బస్సు ప్రమాదానికి గురైంది. వారు మరొక బస్సులో కూర్చున్నందున, సురక్షితంగా తన ఇంటికి తిరిగి వచ్చారు. ఈ ఘటనతో ప్రజల్లో విశ్వాసం కూడా పెరిగింది. ప్రజలు వారి పట్ల చాలా ప్రేమను కలిగి ఉన్నారు . అందుకే సెనెగల్‌లోని వివిధ ప్రాంతాలలో వారి పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలు కూడ జరిగాయి మరియు చాలా మంది అహ్మదీయ్యేతరులు కూడా అట్టి ప్రార్థనలకు హాజరయ్యారు.

మరల ఫటక్ జమాత్ యొక్క సదర్, రోగన్ ఫై సాహిబ్ ఇలా వ్రాసారు: "మునవ్వర్ అహ్మద్ ఖుర్షీద్ సాహిబ్ ఏ ఉత్సాహంతో ఉద్వేగంతో జమాఅత్‌కు సేవలందించారో ఆ విధముగా సేవలందించడం ఇతరులకు కష్టం.

మరొక స్థానిక ముఅల్లిమ్ అయిన జాలు సాహిబ్ ఇలా వ్రాసారు: "మునవ్వర్ సాహిబ్ మొదటిసారి సెనెగల్‌కు వచ్చినప్పుడు, వారితో కలిసి చాలా కాలం పని చేసే అవకాశం నాకు లభించింది. వారు చాలా నీతిమంతులు మరియు ధైర్యవంతులు. జమాత్ పర్యటనలలో, వారు చాలా తెలివిగా మరియు ధైర్యంగా తబ్లీగ్ కార్యక్రమాలను నిర్వహించేవారు. వారు చాలా న్యాయబద్ధమైన వ్యక్తిత్వం గలవారు. జమాత్ సభ్యులతో చాలా ప్రేమతో మరియు సమానత్వంతో వ్యవహరించేవారు.

రాజా బుర్హాన్ సాహిబ్ ఇలా వ్రాసారు: "తన జీవితపు చివరి భాగంలో, వారు చాలా అనారోగ్యానికి గురి అయ్యారు. రోజూ డయాలసిస్ చేయించుకోవలసి వచ్చేది. వారు ఒకసారి ఒక పెళ్లిలో నాకు కలిసారు. 'నేను ఒక దుకాణాన్ని తెరిచాను' అని అన్నారు. నేను దుకాణం తెరవడం అంటే ఏమిటి? అని అడిగాను. వారు ఇలా సమాధానం ఇచ్చారు. 'నేను ఇంట్లో ఉంటున్నాను. కావున ఇంటి బయట ఒక టేబుల్ వేసాను. వేసవిలో నేను ఆ టేబుల్‌పై మంచినీటిని పెడుతున్నాను. మరియు లిటరేచర్‌ను అందుబాటులో ఉంచుతున్నాను. దారిన వెళ్లే వాళ్లకు అవసరమైనచో నీళ్లను అందిస్తాను, దానితోపాటు వాళ్లకు సాహిత్యాన్ని కూడా ఇస్తాను." వారు తన అనారోగ్యం సమయంలో ఖాళీగా కూర్చోలేదు, ఆ సమయంలో కూడవారు కొత్త బోధనా విధానాన్ని కనుగొన్నారు. తబ్లీగ్ ఎలా చేయాలి? అని అడిగేవారూ ఉన్నారు. ఎవరైనా తబ్లిగ్ యొక్క వివిధ మార్గాల కోసం వెతకడానికి ప్రయత్నిస్తే, వారికి తప్పకుండా మార్గాలు కనిపిస్తాయి. ముందు వారిలో ఉత్సాహం ఉండాలి. ఆసక్తి ఉండాలి.

మునవ్వర్ అహ్మద్ ఖుర్షీద్ సాహిబ్ గారికి ఉన్న మరొక లక్షణం ఏమిటంటే, వారు త్వరగా కొత్త భాషలను నేర్చుకోగలుగుతారు. గాంబియాలో వివిధ భాషలు మాట్లాడతారు. వారు ఆయా భాషలను కూడ మాట్లాడేవవారు. ఈ విషయాన్ని ఇక్కడ జామియా అహ్మదీయా లో చదువుకున్న ముగ్గురు గాంబియన్ మిషనరీలను అబ్దుల్లా సాహిబ్, అబ్దుర్ రెహమాన్ సాహిబ్ మరియు ముహమ్మద్ మబాఏ సాహిబ్ గార్లు చెప్పారు. ఆ ముగ్గురు వేర్వేరు తెగలకు చెందినవారు . ఒకరి స్థానిక భాషను మరొకరు అర్థం చేసుకోలేకపోయేవారు, కాని నేను మాత్రం ఆ మూడు భాషలను మాట్లాడేవాడిని అని మునవ్వర్ గారు తెలిపారు.

వారి భార్య, నుస్రత్ జహాన్ సాహిబా ఇలా తెలిపారు: "పిల్లల నైతిక శిక్షణ గురించి వారు చాలా శ్రద్దను చూపేవారు. చాలా ప్రేమతత్వం గలవారు. ఖిలాఫత్ పట్ల అపరిమితమైన ప్రేమను కలిగి ఉండేవారు. వారు తమ జీవిత అంకిత హక్కును నెరవేర్చినారు. వారు అన్ని రకాల వివాదాలను మరియు వాగ్వాదాలను పరిష్కరించ డానికి తన శాయశక్తులా ప్రయత్నించేవారు. వారు చాలా ఆతిథ్య స్వభావులు. ఆఫ్రికాలో ఉన్నప్పుడు వారు ప్రచారం కోసం బయలుదేరినప్పుడు, 'నేను ఎప్పుడు తిరిగి వస్తాను అని చింతించకండి. నేను నా పని పూర్తి చేసిన తర్వాత ఇంటికి తిరిగి వస్తాను. " అని అనేవారు. వారికి ప్రచారం చేయాలనే పిచ్చి బాగా ఉండేది అని వారి శ్రీమతి తెలిపారు. స్పెయిన్‌లో సందేశాన్ని ప్రచారం చేసే అవకాశాన్ని పొందారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ, వారు చాలాసార్లు అక్కడికి వెళ్ళారు. ఈ విధంగా, వారు జమాఅత్‌తో సంబంధాలను కోల్పోయిన వారితో తిరిగి పరిచయాలను ఏర్పర్చినారు.

వారి కుమారుడు, మరియు మిషనరీ అయిన ముహమ్మద్ అహ్మద్ ఖుర్షీద్ ఇలా వ్రాసారు: " ప్రజలకు సహాయం చేయాలని వారు ఎల్లప్పుడూ మాకు సలహా ఇచ్చెవారు. ఎందుకంటే ఇది కూడ ఒక అద్భుతమైన ఆరాధనయేనని, అల్లాహ్ ఇట్టి సహాయానికి సంతోషిస్తాడని తెలిపేవారు. మరల ఇలా అన్నారు. "వారు ఎల్లప్పుడూ ఇస్లామిక్ బోధనలకు అనుగుణముగా నడుచుకోవడాన్ని మేము చూశాము. "

స్పెయిన్ నుండి సల్మాన్ సాల్మీ సాహిబ్ ఇలా వ్రాశారు: "వారు స్పెయిన్ పర్యటనలకు వచ్చినప్పుడు వారితో కలిసి అనేక తబ్లీగ్ కార్యక్రమాలకు వెళ్ళు భాగ్యం నాకు లభించింది. నాకు ఆశ్చర్యం కల్గించిన విషయం ఏమిటంటే, వారు ముందుగా ఆఫ్రికన్ బాటసారులకు సలాం చెప్పేవారు మరియు దుఆ చేసేవారు. చూస్తుండగానే వారిని తమవైపు మలుచుకునేవారు. తక్కువ సమయంలో వారితో మంచి అనుబంధాన్ని ఏర్పరచుకునేవారు. ఆపై వారికి నేను ఫలాన గ్రామానికి చెందిన వాడనని, ఆ గ్రామం చుట్టు ప్రక్కల ఫలాన ఫలాన గ్రామాలు ఉన్నాయని, ఆ ప్రాంత ప్రజలు చాలా

స్వచ్ఛమైనవారని, ఆయా గ్రామాలకు చెందిన ప్రముఖులను గూర్చి కూడ ఆయా బాటసారులకు వారు చెప్పేవారు. ఎందుకనగా వారు ఆఫ్రికన్ బాషలోనే మాట్లాడేవారు. అందువలన ఆయా బాటసారులు కూడ వారి మాటలను ఆసక్తితో వినేవారు. ఆయా బాటసారులకు ఆశ్చర్యమేసేది. మరోవైపు ఆనందం కలిగేది. రెండు మూడు సార్లు పరస్పరం సంభాషించుకున్న తరువాత ఆయా బాటసారులు కూడ జమాఅత్‌కు దగ్గరయ్యేవారు. అప్పుడు మునవ్వర్ గారు వారికి జమాఅత్ సందేశాన్ని అందించేవారు.

మరల ఇలా తెలిపారు. మొదటి సారి పరిచయం ఏర్పడిన సమయంలోనే వారు జమాఅత్ సందేశాన్ని ఇచ్చేవారు కాదు. ముందుగా వ్యక్తిగత అనుబంధాన్ని పెంచుకునేవారు. ఆ తరువాత రెండవ లేదా మూడవసారి కలుసుకున్నప్పుడు వారికి ప్రచారం చేస్తూ , జమాఅత్ సందేశాన్ని అందించేవారు. మరల ఇలా తెలిపారు. అప్పటి వరకు వారితో ప్రజలకు ఉన్న వ్యక్తి గత అనుబంధం మరియు సుగుణాల వలన ప్రచారం కోసం దారులు తెరుచుకునేవి. ఆ తరువాత సందేశాన్ని అందించగా ప్రజలు వెంటనే బైఅత్ చేసేవారు.

మొత్తానికి వారు స్పెయిన్‌లో చాలా కాలం సేవలందించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు అక్కడ కూడ జమాఅత్‌లను స్థాపించారు. అహ్మదియ్యత్ మరియు నిజమైన ఇస్లాం యొక్క సందేశాన్ని చేరవేయాలనే ఒక ఉత్సాహం వారికి అమితముగా ఉండేది. ఈ ఉత్సాహంతో పాటు వారిలో విధేయత కూడ చాలా ఎక్కువగా ఉండేది. ఇది ముమ్మాటికి సత్యం. స్పెయిన్‌కు వెళ్లమని చెప్పగానే వారు అనారోగ్యంతో ఉన్నప్పటికీ, ఎటువంటి సాకు చూపకుండా వెళ్లిపోయారు.

సర్వశక్తిమంతుడైన అల్లా జమాత్‌కు నిస్వార్థంగా సేవలు అందించే, తమ కర్తవ్యాలను బాధ్యతతో నెరవేర్చునటు వంటి మురబ్బిలను అందించుగాకా!.అల్లాహ్ తాలా వారి స్థాయిని మరియు అంతస్థును పెంచుగాకా!.

రెండవ అంత్యక్రియలు ఇక్బాల్ అహ్మద్ మునీర్ సాహిబ్ మురబ్బి సిల్‌సిలా గారిది. చౌదరి మునీర్ అహ్మద్ సాహిబ్ కుమారుడు. వీరు పాకిస్తాన్‌లో ఉన్నారు. వారు కూడ ఇటీవల మరణించారు. 1895లో వారి తాతగారైన చౌదరి గులాం హైదర్ సాహిబ్ ద్వారా అహ్మదీయత్ వారి కుటుంబానికి పరిచియమైయ్యింది. మృతుడు 1983లో జామియా అహ్మదీయాలో తన చదువును పూర్తి చేశాడు, ఆ తర్వాత ఇస్లాహ్-ఓ-ఇర్షాద్ మర్కజియ్యాలో పనిచేశాడు. ఆ తర్వాత 2001 నుండి 2008 వరకు సియెరాలియోన్‌లో పనిచేసి, ఆపై పాకిస్తాన్‌కు తిరిగి వచ్చాడు. ఆ తర్వాత పాకిస్థాన్‌లోని పలు జిల్లాల్లో సేవలందించారు. వారు హార్ట్ పేషెంట్, అయినప్పటికీ, వారు శ్రద్ధగా పనిచేశారు. అల్లా దయ వల్ల వారు వసియ్యత్ చేశారు. ఎంతో శ్రద్ధతో, శ్రమతో తన సేవలను అందించారు. ప్రజలతో సాన్నిహిత్యంగా ఉండేవారు, స్వచ్ఛత వ్యక్తిత్వం గలవారు. . మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

మిషనరీ అయిన అబ్దుల్ వకిల్ సాహిబ్ ఇలా వ్రాశారు: "వారు అందరి ప్రేమాభిమానాలను పొందినవారు. ఖిలాఫత్‌తో పటిష్ట అనుబంధాన్ని కలిగి ఉండేవారు. శ్రమించేవారు. ప్రభావశీలురు. అయినాకూడ మనస్సు నిండా ప్రేమను కల్గినవారు. పరిచయం అయిన కొంత సమయంలోనే వారి వినయంను గూర్చి ఇట్టే అర్థమవుతుంది.

కరాచీకి చెందిన నాయబ్ అమీర్ మరియు వారితో కలిసి పనిచేసిన సయ్యద్ మునీర్ అహ్మద్ సాహిబ్ ఇలా తెలిపారు. "వారు చాలా కష్టపడి పనిచేసేవారు మరియు నిజాయితీగల వ్యక్తి. వారికి ఏ పని అప్పగించినా దానికి ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పూర్తి చేసేవారు. క్రమం తప్పకుండా వారు కార్యాలయానికి వచ్చేవారు. వారికి ఉన్న అనుభవంతో మాకు సలహా ఇచ్చేవారు." మరల ఇలా తెలిపారు. వారి వలన నాకు కూడ మనోధైర్యం పెరిగేది. స్వచ్ఛమైన మనస్సుగలవారు. తమ వీధి ప్రజలతో వ్యక్తిగత పరిచయాలుండేవి. అందువలన వారి పనులు చాలా సులువుగా పూర్తిగావించబడేవి. అందువలనే ప్రజల ఆసక్తిని చందాల వైపు మళ్ళించు బాధ్యతను వారికే అప్పగించేవారు. ఆ తరువాత వీరు వారిని ప్రోత్సహించినప్పుడు ప్రజలు తప్పకుండా ప్రభావితులయ్యేవారు. అల్లాహ్ తాలా మృతున్ని కరుణించుగాకా!. వారి స్థాయిని అంతస్థును పెంచుగాకా!.

మూడవ ప్రస్తావన, ఇటీవల మరణించిన ఖాదియాన్‌కు చెందిన దర్వేష్ దివంగత మియాఁ అబ్దుల్ అజీమ్ సాహిబ్ గారి భార్య సయ్యదా నుస్రత్ జహాన్ బేగం సాహిబా గారిది. వీరు చాలా కాలంగా మంచాన పడ్డారు. దర్వేష్ కాలపు తొలినాళ్లలో, ఒడిషా రాష్ట్రం నుండి ఖాదియాన్‌కు వచ్చిన మొదటి వివాహిత మహిళ వారు. మృతురాలు తన భర్తతో క్లిష్ట పరిస్థితుల్లో ఎంతో ఓర్పుతో, కృతజ్ఞతతో గడిపింది. వారు ప్రార్థనలు మరియు ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు, చేసేవారు. వారు అంకితభావం మరియు నిజాయితీ కల్గినవారు. క్రమం తప్పకుండా పవిత్ర ఖురాన్ పఠించేవారు. మరియు ఇతరులకు కూడ పఠించడం నేర్పించేవారు. వారు చాలా మంది పిల్లలకు మరియు మహిళలకు పవిత్ర ఖురాన్‌ను నేర్పించారు. దర్వేషీ కాలంలో వారి ఆదాయం తక్కువగా ఉన్న సమయంలో సహాయం కోసం ఇతరుల వైపు చూడకుండా, స్వయముగా కోళ్లనుపెంచుకున్నారు. ప్రజా సేవలో వారు ఎల్లప్పుడు ముందుండేవారు. ఖాదియాన్‌లో మహిళలు మృతి చెందినప్పుడు వారి స్నానము మరియు సమాధి కార్యక్రమాలలో ముందుండి సేవలందించేవారు. వారికి స్నానం చేయించడంలో సహాయం చేసేవారు. వర్తమాన ఖలీఫా పట్ల అభిమానాన్ని కల్గియుండేవారు. ప్రతి ఆర్థిక ప్రకటనలో భాగస్వాములయ్యేవారు. మృతురాలు వసియ్యత్ కూడ చేశారు. వారికి నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె ఖుర్షీద్ అన్వర్ సాహిబ్ గారి సవతి తల్లి. వీరు జమాత్ చరిత్రకారులు దోస్త్ ముహమ్మద్ షాహిద్ సాహిబ్ గారికి పిన్నమ్మ.

సర్వశక్తిమంతుడైన అల్లా వారికి తన దయానుగ్రహాలను ప్రసాదించి, వారి స్థాయిని పెంచుగాకా!. జుమా నమాజ్ తర్వాత, నేను వారి పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలను చదివిస్తాను. (సమాప్తం).

(12 వ పేజి తరువాత) అయినా కూడ అతనికి ఏమి చేయలేరు. అల్లాహ్ తాలా అలాంటి ఒక్క వ్యక్తిని కాపాడడం కోసం లక్షలాది, కోట్లాది మంది ప్రజలను నాశనం చేయవలసి వచ్చిన అతడు నాశనం చేస్తాడు. అలా ఆ ఒక్కడి కోసం లక్షలాది మందిని అంతం చేస్తాడు. "

మరల ఇలా తెలిపారు. " గుర్తుంచుకోండి. ఈ నమాజ్ ద్వారా ఇహ మరియు పరలోకాలు రెండు చక్కదిద్దబడుతాయి. "

ఆ రెండు కూడ ఈ నమాజ్‌తోనే లభిస్తాయి. ఒకవేళ మానవుడు అల్లాహ్ కొరకు నమాజ్‌లు సల్పినచో. మరల ఇలా తెలిపారు. " కాని నమాజ్‌లు చేయునట్టి అనేక మందిపై ఆ నమాజ్ ద్వారనే శపించబడుతారు. " (మాల్ఫుజాత్, సంపుటి 10, పుట 66, ఎడిషన్ 1984)

అల్లాహ్ తాలా మనకు నమాజ్‌ల హక్కులను చెల్లించు భాగ్యాన్ని కల్గించు గాకా!. అల్లాహ్ తాలా అసంతృప్తికి గురి చేసే విధముగా మన నమాజ్‌లు ఉండకుండా చూడుగాకా!. మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులము అగుదుము గాకా!. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాల ప్రకారం మనం అల్లాహ్‌తాలాతో అనుబంధాన్ని పెంచుకొని ఆయా వాగ్దానాలను పొందుదుము గాకా!. మనం మన తరాల వారిని కూడవారి ఉజ్వలభవిష్యత్తుకు మరియు వారి తరువాత వచ్చే తరాల వారి ఉజ్వల భవిష్యత్తుకు పూచికత్తుగా నిలుచునట్టి విధముగా నమాజ్‌లను నేర్పించువారము అయ్యే భాగ్యాన్ని కల్గించుగాకా!.

ఇది సాధించబడినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పినట్లుగా, ప్రపంచంలోని ఏ మోసం లేదా సాతాను దాడి మన పురోగతిని ఆపలేవు. ప్రపంచం మనల్ని నాశనం చేయడానికి, అంతం చేయడానికి వేల ప్రణాళికలు తయారు చేసినా, అది మనకు ఎటువంటి హాని కలిగించదు. వాస్తవానికి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పినట్లుగా, సర్వశక్తిమంతుడైన అల్లా తన సేవకుల కోసం లక్షలు మరియు కోట్లాది మంది ప్రజలను నాశనం చేయగలడు. కావున సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రేమను మరియు అతని ప్రసన్నతను పొందేందుకు మనం కృషి చేయాలి మరియు మన ఆరాధన ప్రమాణాలను నిజంగా పెంచుకోవాలి. ఈ యుగంలో దజ్జాల్ ఖచ్చితంగా నాశనం అవుతుంది. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానం . ఇందులో ఎటువంటి సందేహం లేదు.

మనం మన ఆరాధనా ప్రమాణాలను పెంపొందించుకోవడం ద్వారా మరియు మన పరిస్థితులను మెరుగుపరచుకోవడం ద్వారా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో భాగమయ్యే హక్కును నెరవేర్చేవారిలో మనం భాగం అయితే అదే మన అదృష్టం. ఈ హక్కును సక్రమంగా నెరవేర్చడానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిన ఒక పద్ధతి ఏమిటంటే, అత్యంత ఉత్సుకత మరియు వినయాన్ని ప్రదర్శించడం, మనస్సును కరిగించడం ( మరో మాటలో చెప్పాలంటే, ఏడ్వడం మరియు పూర్తి వేదనను వ్యక్తపరచడం .) ఇవన్నియు వినయంతో అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లడం ద్వారా సాధించవచ్చును. కావున ఈ స్థాయిని పొందుటకు ప్రయత్నించుము. ఈ స్థాయిని ఏ విధముగా సాధించాలి. మరల ఇలా తెలిపారు. "మీ పగలు మీ రాత్రులు మొత్తం ఏ క్షణమైన దుఆలతో ఖాళి ఉండకూడదు. " (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 67, ఎడిషన్ 1984)

ఈ పరిస్థితి నెలకొన్నప్పుడే మనం అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందడానికి వారసులం అవుతాము. సాతాను మరియు దజ్జాల్ దాడులు ప్రభావిత రహితముగా మారుతాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను అనుసరిస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆకాంక్షా మేరకు మన జీవితాలను గడపడానికి వీలు కల్పించుగాకా!. హుజూర్ అలైహిస్సలాం బైఅత్ హక్కును చెల్లించు వారమయ్యే భాగ్యాన్ని కల్పించుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రసన్నతయే మన ఏకైక ఉద్దేశ్యం కావాలి. మన పరిస్థితులు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క సంతోషానికి అనుగుణంగా ఉండేలా, మనలో మనం స్వచ్ఛమైన పరివర్తనను తీసుకురాగలిగే వరకు మనం ఎప్పుడూ విశ్రమించబోమని ప్రతిజ్ఞ చేద్దాం. సాతాను మనలలో లేదా మన పిల్లలలోగాని మరియు మన సంతానంలో గాని ప్రవేశించకుండా అడ్డుకోవాలి. ఇందుకోసం అన్ని రకాలుగా మనం కృషి చేద్దాం . దీనిని సాధించడానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు బోధించిన బోధనలను అనుసారం ప్రయత్నించుదాం. ప్రపంచానికి కూడ సాతాను మరియు దజ్జాల్ నుండి విముక్తి కల్గించుకు పూర్తి స్థాయిలో కృషి చేద్దాం. అల్లాహ్ తాలా ఇట్టి భాగ్యాన్ని మనకు అనుగ్రహించుగాకా!.

ప్రత్యర్థుల దుష్ట కుతంత్రాల నుండి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పాకిస్తాన్ అహ్మదీయులను రక్షించాలని దుఆలు చేయండి. ఆ దుష్టుల దుష్ట పన్నాగాలను తిరిగి వారిపైనే వేయుగాకా!. పాకిస్థాన్‌లో నివసిస్తున్న అహ్మదీయులు స్వయముగా తమ కోసం ఎంతో ఆవేదనతో ప్రార్థించాలి. ఇది కేవలం మూడు లేదా నాలుగు రోజులు లేదా వారానికి పరిమితం కాకూడదు. నిజానికి, నిరంతరం ప్రార్థించాలి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రసన్నతకు అనుగుణంగా తమ జీవితాలను మార్చుకుంటానని ప్రతిజ్ఞ చేయాలి.

బుర్కినా ఫాసో, బంగ్లాదేశ్ మరియు అల్‌జజాయిర్‌లోని అహ్మదీయుల కోసం మరియు ప్రపంచంలోని ప్రతి దేశంలో నివసిస్తున్న అహ్మదీయుల కోసం ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లా ప్రతి అహ్మదీని శత్రువుల దుష్ట కుతంత్రాల నుండి రక్షించుగాకా!. ప్రతి అహ్మదీ విశ్వాసాన్ని మరియు దృఢ నిశ్చయాన్ని పెంచుగాకా!.

సర్వశక్తిమంతుడైన అల్లా మనలో మనం పవిత్రమైన పరివర్తన చెందేలా మరియు ప్రార్థన చేసే అవకాశాన్ని కూడా ప్రసాదించుగాకా!. అట్టి ప్రార్థనలను కూడా అంగీకరించుగాకా!.

# జుమా ప్రసంగము

"నిష్టాపరత మరియు మూర్ఖత్వం రెండు ఒకేచోట ఏకం కాలేవు" (హ|జత్ మసీహ్ మౌవూద్ (అ))

కావలసింది నిష్టాపరత, కావలసింది అల్లాహ్ ఆదేశాలను నిరంతరం ఆచరించడం, కావలసింది అల్లాహ్ తాలా ప్రసన్నత మరియు దైవభీతిని సాధించాలనే దృక్పథం.

రమజాన్ మాసంలో నిష్టాపరత ప్రామాణికాలను పొందడానికి అల్లాహ్ తాలా ఒక శిక్షణ వాతవరణంను, వ్యవస్థను మన కోసం ఏర్పాటు చేశాడు. కావున మనం ప్రతి రమజాన్ మాసం తరువాత కూడ మన నిష్టాపరత యొక్క ఉన్నత ప్రామాణికాలను పెంచుకుంటూ పోవాలి. అంతేగాని రమజాన్ మాసం తరువాత మరల మనం మన పూర్వ అధమ స్థానం వైపు వెళ్ళకూడదు.

దుఆలలో ఒక అయిస్కాంతత్వపు శక్తి ఉన్నది. అది దయానుగ్రహాలను తనవైపు ఆకర్షిస్తుంది. (హ|జత్ మసీహ్ మౌవూద్ (అ))
మీ పగల్లు, మీ రాత్రుల్లు మొత్తానికి ఏ క్షణం కూడ మీరు దుఆల రహితముగా ఉండకుండ చూసుకోవాలి. (హ|జత్ మసీహ్ మౌవూద్ (అ))

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ|జత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 21 ఏప్రిల్ 2023 ( 21 షహాదత్ 1402) మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్ యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈరోజు రంజాన్ చివరి శుక్రవారం. రంజాన్ మాసం ఇక ముగుస్తుంది మరియు రంజాన్ సందర్భంగా ప్రార్థనలు చేయడానికి మరియు తమలో నూతన పరివర్తన తీసుకురావడానికి ప్రత్యేక కృషి చేయాలనే ఉద్దేశ్యంతో చాలా మంది ప్రణాళికలు తయారు చేసుకున్నారు. కానీ వారు అనుకున్నదాని ప్రకారం ఆచరించలేక పోయారు. చాలా మంది నాకు ఈ విధముగానే ఉత్తరాలు వ్రాసారు. ఈ రోజు, రంజాన్ మాసపు చివరి రోజు కూడా కొన్ని గంటల తర్వాత ముగుస్తుంది.

శుక్రవారం ఒక శుభప్రదమైన రోజు. ఈ రోజు ప్రత్యేకించి దుఆలను ఆలకించు ఒక సమయం కూడ వస్తుంది. (సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-జుముహ్ బాబ్ అల్-సాతు అల్లాతి ఫి యౌమ్ అల్-జుముఅతి, హదీస్ 935)

కావున, మనము కోరుకున్నట్లు మన రంజాన్ రోజులను గడపకపోయినా, లేదా విశ్వాసులుగా వాటిని గడపవలసిఉన్నా గడపలేకపోయినా, ఈ రోజు మిగిలి ఉన్న సమయంలో అల్లాహ్ తాలా మన బలహీనతలను దూరం చేసి, మనలను కరుణించి, అల్లాహ్ తాలా మనతో కోరుకున్న విధముగా మన జీవితాలను శాశ్వతముగా మల్చుకోవడానికి తగిన భాగ్యమును కల్పించమని మనం దుఆలు చేస్తూ ఇందుకు అనుగుణంగా మనం ప్రతిజ్ఞ చేసుకోవాలి.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అత్యంత దయగలవాడు. రమజాన్ మాసపు శుక్రవారం రోజునే మీ దుఆలు స్వీకరించబడు ఒక ఘడియ వస్తుందని మనకు తెలుపకుండా అలాంటి ఘడియలు ప్రతి జుమా రోజున వస్తాయి అని తెలిపారు. కావున మనం ఈ రమజాన్ తరువాత కూడ మన దైవభీతి ప్రామాణికాన్ని పెంచుకుంటామని, అందుకు పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తామని, అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందుటకు ప్రయత్నిస్తామని, వచ్చే శుక్రవారం వరకు తమ ప్రార్థనలను స్వచ్ఛతతో అల్లాహ్ కొరకు అంకితం చేస్తామని, అలాగే ప్రతి రెండు జుమాల మధ్య కాలాన్ని తమ ప్రార్థనలతో, సత్కార్యములతో ఆలంకరించుకుంటామని, ధర్మానికి ప్రాపంచికతపై ప్రాధాన్యతనిస్తామని, వచ్చే రమజాన్ వరకు ఈ కార్యక్రమాలను ఇలాగే కొనసాగించుటకు ప్రయత్నిస్తామని ఈ రోజు మనం దుఆలు చేస్తూ ప్రతిజ్ఞ చేసినచో అట్టి ప్రయత్నాల ద్వారనే ఒకవేళ మనం ఈ రమజాన్ మాసంలో మనలో పవిత్ర మార్పును ఏర్పర్చుకోవాలని ప్రయత్నించి, కొన్ని కారణాల వలన అందుకు అనుగుణముగా ప్రయత్నించలేక పోయినప్పటికి ఈ నిజమైన నిష్టాపరత పెరుగుతుంది.

మనం ఎప్పుడైతే స్వచ్ఛతతో అల్లాహ్ తాలా కొరకు మన ప్రార్థనలను, మన ఆచరణలను కొనసాగిస్తామో అప్పుడే అత్యంత కరుణామయుడు, దయామయుడు, అడుగనిదే ఇచ్చువాడైన అల్లాహ్ మనం ఈ రమజాన్ మాసంలో ఆచరించిన కొద్ది సత్కార్యములకు కూడ అనేక రకాల శుభములను, అనుగ్రహాలను అనుగ్రహించును. నిజానికి ముఖ్యమైనది ధార్మికత. క్రమం తప్పకుండా అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరించడం కూడ ప్రధానమైనదే.

దైవభీతి మరియు అల్లాహ్ ప్రసన్నతను కోరుకోవడమే ముఖ్యోద్దేశమై ఉండాలి. ఎవరైనా ఇందుకు అనుగుణముగా అనుదుచుకుంటూ, ప్రాపంచిక జీవితంలో మునిగి పోకుండా ఉంటూ ధార్మికతపై ప్రపంచానికి ప్రాధాన్యతను ఇవ్వకుండా ఉన్నా కూడ ఈ రంజాన్ మాసంలో మనల్ని మనం మార్చుకోవడానికి చేసిన ప్రార్థనలను మరియు ప్రయత్నాలను సర్వశక్తిమంతుడైన అల్లా స్వీకరిస్తాడు. మరియు మనలను అనుగ్రహిస్తూనే ఉంటాడు. కాబట్టి, ఈ ప్రాథమిక ఆంశంను మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. ప్రతి అహ్మదీ ఎల్లప్పుడూ ఈ లక్ష్యాన్ని సాధించడంలో శ్రద్ధ వహించాలి. అంతేగాక, మన జీవితంలో ఒక్కసారి మనం ధర్మమార్గంలో నడిచి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను కోరుకుంటే, అప్పుడు మనం మన పిల్లలకు మరియు సంతానానికి ఆదర్శంగా ఉంటాము, ఇది ఒక తరం నుండి మరొక తరానికి సద్గుణాలను అందించే స్ఫూర్తిని కలిగిస్తుంది.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయతో, మనము ఈ యుగపు ఇమామ్ మరియ ఆc హ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య దాసుని బైఅత్ చేశాము. మనం బైఅత్ చేసిన షరతుల సారాంశమేమనగా, ఎల్లప్పుడూ ధర్మాన్ని గుర్తుంచుకోవడం. ప్రతి సంవత్సరం ఒక్క నెల వరకే మన ప్రయత్నాలను పరిమితం చేయకుండా లేదా ప్రతి సంవత్సరం ఒక నెల రోజులు మాత్రమే ప్రయత్నించకుండా ఈ ప్రయత్నాలను మన జీవితాల్లో ఉత్తమ పరివర్తనను తీసుకురావడానికి అనుగుణంగా మార్చుకోవాలని హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు పదే పదే నొక్కి చెప్పారు. నిజానికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ రంజాన్ మాసంలో ఉన్నతమైన ధర్మ ప్రమాణాలను పొందేందుకు ఒక పవిత్రమైన వాతావరణాన్ని అభివృద్ధి చేసే పరిస్థితులను సృష్టించినప్పటికి, ప్రతి రంజాన్ తర్వాత, మనం ధర్మం యొక్క తదుపరి దశలను పొందడం కోసం ప్రయత్నించాలనే ఈ పరిస్థితులను ఏర్పాటు చేశాడు. అంతేగాని రమజాన్ తరువాత మనం మరల మన పూర్వ స్థితికి వెళ్ళిపోవడానికి కాదు.

అందుకే, నేను చెప్పినట్లుగా, హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధార్మిక ప్రమాణాలను పెంచడానికి , మనలను సంస్కరించడానికి మాత్రమే అవతరించబడ్డారు. కావున ఒకానొక సందర్భములో వారు అలైహిస్సలాం ఇలా తెలిపారు."సత్యం మరియు విశ్వాసంను పునరుజ్జీవింప జేయుటకు మరియు ధార్మికత హృదయాలలో జనింప జేయుటకు నేను పంపబడ్డాను. కావున ఇదే నా ఆగమనం యొక్క ముఖ్యోద్దేశం. " ఇదే నా అవతరణ యొక్క ఉద్దేశం. మరల ఇలా తెలిపారు. " స్వర్గం దూరమైన తర్వాత మళ్లీ

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

భూతలానికి దగ్గరవుతుందని నాకు చెప్పబడింది." (కితాబ్-ఉల్-బరియాహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 13, పేజీలు. 293-294 ఫుట్‌నోట్)

ఇవి మనం ఎప్పుడూ గుర్తుంచుకోవలసిన విషయాలు. హుజూర్ (అ) ప్రవక్తృత్వ కాలం ప్రవక్తృత్వ మార్గంలో కొనసాగుచున్న ఖిలాఫత్ రూపంలో స్థాపితమై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి అనుసారం ప్రళయదినం వరకు కొనసాగుతుంది. కావున హుజూర్ (అ)ను విశ్వసించువారే సత్యంపై నిలబడుతూ, తమ విశ్వాసాలను కాపాడుకుంటూ, అట్టి విశ్వాసాల ఉన్నతమైన ప్రామాణికాలను పొందవలెను. అందువలన కేవలం ఒక నెల పాటు పుణ్యకార్యాలు చేయడం ద్వారా లేదా పుణ్యకార్యాలు చేయాలనే కోరిక కలిగి ఉండటం ద్వారా లేదా కేవలం ఒక నెల పాటు ప్రార్థనలు చేయడం ద్వారా మరియు ప్రార్థనతో ప్రత్యేక అనుబంధాన్ని కలిగి ఉండటం ద్వారా లేదా కేవలం ఒక నెల మొత్తం మసీదులను ప్రజలతో నింపడం ద్వారా దీనిని సాధించలేము. . వాస్తవానికి, ఒకరు సత్యాన్ని అంగీకరించినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్‌ను విశ్వసించి బైఅత్ చేసిన తరువాత తమ విశ్వాసపు ప్రామాణికాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించాలి.

మనం అలా ప్రయత్నించినప్పుడే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ప్రత్యేక అనుబంధాన్ని కల్గిన వారిలో మనం కూడ పరిగణించబడుతాము. వారి బైఅత్ యొక్క ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకుని, దానికి న్యాయం చేయడానికి ప్రయత్నించిన వారిని గూర్చి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇలా పేర్కొన్నాడు: "నేను మీతో మరియు మీ కుటుంబ సభ్యులతో ఉన్నాను." (తజ్‌కిరా, పుట 630, ఎడిషన్ 4) ఒకరికి ప్రియమైన వ్యక్తిగా మారడానికి, అత్యంత ప్రాథమిక షరతు ఏమిటంటే, వారు చెప్పేదానికి కట్టుబడి ఉండాలి మరియు వారి ఇష్టానికి అనుగుణంగా వారి జీవితాన్ని గడపాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ భవిష్యవాణిలో తాను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రియమైనవారితో ఉంటానని తెల్పినాడు. ఈ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వయంగా ఒక వ్యక్తికి తోడుగా నిలిచినప్పుడు, అట్టి వ్యక్తికి మరొకరికి అవసరం ఉండదు.

తమ విశ్వాసంలో ఈ ప్రమాణాన్ని సాధించిన వారు మనలో అదృష్టవంతులు, తద్వారా వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క సాన్నిహిత్యాన్ని ఎల్లప్పటికి పొందుతూ ఉంటారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒకరికి తోడుగా ఉన్నచో వారి జీవితం ఇహలోకంలో మరియు పరలోకంలో మెరుగుపడుతుంది.

ఈ విధంగా, మనం మనలో నిష్టాపరతను పెంపొందించుకుంటూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యాలను నెరవేర్చవాలి. ఏది ఏమైనప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను పొందే ప్రయత్నంలో మనం స్థిరంగా ఉన్నప్పుడు మాత్రమే ఇది జరుగుతుంది. హుజూర్ (అ) తమ ఉపదేశంలో ఈవిధముగా కూడ తెలిపారు. "అప్పుడు ఆకాశం భూమికి దగ్గరగా వస్తుంది. మనకు అతని అనుగ్రహం లభించినప్పుడే ఆకాశం భూమికి దగ్గరగా చేరుతుంది. ఖురాన్ మరియు సున్నత్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం ఆచరణవ్యవహారపు వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు వివరించిన మార్గాన్ని అనుసరించినప్పుడే ఆకాశాలు భూమికి దగ్గరగా చేరుకుంటాయి. అప్పుడు మనం కూడ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహపు వర్షించు వారిలో మరియు దుఆలు ఆమోదించబడు వారిలో పరిగణించ బడుతాము.

. మన జీవితంలో మనం ఈ సంకేతాలను చూసినప్పుడు మాత్రమే, ఇతరులకు రండి! ఒకవేళ మీరు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో సజీవ సంబంధాన్ని ఏర్పరచుకోవాలనుకుంటే మరియు మీరు మీ విశ్వాసాన్ని బలపరచుకోవాలనుకుంటే, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యదానుని స్వీకరించుము అని మనం ఆత్మవిశ్వాసంతో ఆహ్వానపు సందేశాన్ని అందించగలము. ఇది నిష్టాపరతకు చెందిన ఉన్నత ప్రమాణాలను సాధించి, వాటిపై నిరంతరం స్థిరపడి ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. అప్పుడు మనం అల్లాహ్ యొక్క శుభ సంకేతాలను కూడ చూడగలము. మనలో ఈ సూత్రాన్ని అర్థం చేసుకుని, తమ జీవితాలను సత్కార్య మరియు నిష్టాపరతల ప్రామాణికాల వరకు తీసుకవెళ్ళినవారు లేదా తీసుకవెళ్ళు టకు ప్రయత్నించే వారు అల్లాహ్ తాలా అనుగ్రహపు దృశ్యాలను తిలకించగలరు. ఒకవేళ మనం మన జీవితాలను అల్లాహ్ ఆదేశాలకు అనుగుణముగా ధర్మానిష్టాపరత మార్గంలో నడిపించు కొనుచున్నచో మనలో కూడ ప్రతి ఒక్కరు అట్టి సంకేతాలను చూడవచ్చును.

నిజమైన నిష్టాపరత అంటే ఏమిటి? ధర్మమార్గంలో నడిచే వ్యక్తి యొక్క లక్షణాలు ఏమిటి? అటువంటి వ్యక్తితో సర్వశక్తిమంతుడైన అల్లా ఎలా ప్రవర్తిస్తాడు? దీనికి సంబంధించి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

'ధర్మానిష్టాపరతతో అజ్ఞానం ఎన్నడు మమేకం కాదు. " కావున నిష్టాపరుడు అజ్ఞానుడు కాజాలడు అనుటకు ఇదొక ప్రాథమిక సూత్రం. నిజమైన నిష్టాపరుడు ప్రార్థనలు చేయును. దానికితోడుగా ప్రజల హక్కులను నెరవేర్చును. కాబట్టి, ఇది మనం ఎల్లవ్వుడూ గుర్తుంచుకోవలసిన ప్రాథమిక అంశం.మరల ఇలా తెలిపారు. " నిజమైన నిష్టాపరత తనతో పాటు ఒక తేజస్సును కల్గిఉంటుంది. ఈ విషయాన్ని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. యా అయ్యుహాల్లజీన ఆమనూ ఇన్ తత్తఖూ ల్లాహ యజ్అల్లకుం ఫుర్‌ఖానన్ వ్వ యుకఫ్ఫిర్ అన్‌కుం సయ్యిఆతికుం (అన్‌ఫాల్:30) వ యజ్ అల్లకుం నూరన్ తమ్‌షూన బిహీ (అల్ హదీద్ :29) అనగా ఓ విశ్వాసులారా! మీరు ధర్మనిష్టాపరతలో స్థిరంగా ఉండి, అల్లాహ్ కొరకు, దైవభీతిలో దృఢంగా మరియు పట్టుదలతో దానిని గట్టిగా పట్టుకుంటే, అతడు మీ మరియు మీ ప్రత్యర్థుల మధ్య స్పష్టమైన వత్యాసాన్ని చూపుతాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వివరణాత్మక అనువాదాన్ని వ్రాసారు. "అల్లాహ్ తాలా కొరకు ఒకరు నిష్టాపరత లక్షణాన్ని అలవర్చుకొని, అందులో స్థిరంగా ఉన్నచో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నిష్టాపరులు మరియు ఇతరుల మధ్య తేడాను చూపుతాడు." తేడా ఏమిటి? మీరు అనుసరించుటకు అనుగుణయోగ్యమైన ఒక తేజస్సును అతడు మీకు అనుగ్రహిస్తాడు. అనగా ఆ తేజస్సు మీ కర్మలలో, వాక్కులో, సామర్థ్యాలలో మరియు ఇంద్రియాలలో నుండి బహిర్గతమవును. మీ మేథస్సు కూడ తేజస్సుతో నిండి ఉంటుంది. మీ పనులకు తగిన మాటలలో కూడ తేజస్సు ఉంటుంది. మీ కన్నులలో కూడ ఆ తేజస్సు ఉంటుంది. మీ చెవులలో కూడ ఆ తెజస్సు ఉంటుంది. మీ నోటిలో కూడ ఆ తెజస్సు ఉంటుంది. మీ పలుకులో తేజస్సు ఉంటుంది. మీ ప్రతి కదలికలో మరియు విశ్రాంతి స్థితిలో తేజస్సు ఉంటుంది. నీవు నడిచే దారులు వెలిగిపోతాయి. సంక్షిప్తంగా, మీ అన్ని మార్గాలు, మీ శక్తిసామర్యములు మరియు మీ ఇంద్రియాలు కూడ తేజస్సుతో నిండి ఉంటాయి మరియు మీరు పూర్తిగా వెలుగులో నడుస్తారు. (ఆయినా-ఎ-కమలాతే- ఎ-ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పేజీలు. 177-178)

కాబట్టి, నిజమైన విశ్వాసి మరియు నిష్టాపరులు ఈ స్థాయిని అంతస్థులను సాధించుటకు ప్రయత్నించవలెను.

రంజాన్ మాసం దాటిపోయినా, మనం దీనిని సాధించేందుకు ప్రయత్నించవచ్చు. మన మాటలు మరియు పనులపై సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆధిపత్యం పూర్తి స్థాయిలో ఉండునట్టి మనలో ఈ స్థాయిని సాధించిన వారు ఎంతో అదృష్టవంతులు. మన ప్రతి కదలిక మరియు ప్రతి చర్య సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను సాధించడానికై ఉండాలి. మన రాకడ, పోకడలు, మన కూర్చోవడం, నిలబడడం మొత్తానికి అన్నియు అల్లాహ్ తాలా ప్రీతిని పొందడానికై ఉండాలి. ఇది జరిగినప్పుడు మాత్రమే మనం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆధ్యాత్మిక వెలుగులో పాలుపంచుకోగలము. ఈ ప్రపంచపు తళుకులు, మెరుపుల కోసం కాకుండా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రీతిని పొందడం మాత్రమే మన లక్ష్యమై ఉండాలి. అప్పుడే మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ లక్ష్యాన్ని నెరవేర్చిన వారము అవుతాము. ఒక నిర్దిష్ట ప్రయత్నం ద్వార మన వాగ్దానాన్ని నెరవేర్చినవారము అవుతాము. ఒకవేళ మన జీవితాల్లో ఈ పవిత్రమైన మార్పును తీసుకురావాలని మనం కోరుకోకపోతే లేదా ఈ విషయంలో ఎటువంటి ప్రయత్నం చేయకపోతే, మనం చేసే వాగ్దానాలన్నియు తప్పుడు వాగ్దానాలే అనబడుతాయి. రమజాన్ మాసంలో మనం చేసిన ఈ తాత్కాలిక పుణ్యాలు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చవు. కావున మనం ఎల్లప్పుడు ఆ అంశాన్ని దృష్టియందుంచుకోని మన ఆత్మపరిశీలన చేసుకోవాలి. అనగా పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల దృష్ట్యా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు వివరముగా తెల్పిన ఆ నిష్టాపరత లక్ష్యాలను సాధించుటకు ప్రయత్నిస్తున్నామా? లేదా? అని చూసుకోవాలి. ఇందుకు అనుగుణంగా మన జీవితాలను మార్చుకోవడానికి మనం ప్రయత్నిస్తుంటే, వాస్తవానికి మనం సాతానును ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నామని అర్థం. అప్పుడు సాతానును ఎదుర్కొనుటకు అల్లాహ్ తాలా మనకు తన సహాయాన్ని అందించును. సాతాను చేయు ప్రతి దాడిని నిరుపయోగంగా మార్చును, బలహీనముగా చేయును. ప్రస్తుత యుగంలో, సాతాను అన్ని వైపుల నుండి మనలను చుట్టుముట్టింది కావున సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహాయం లేకుండా దాని పట్టు నుండి తప్పించుకోవడం సాధ్యం కాదు. అయితే, ధర్మానికి కట్టుబడి ఉన్నవారికి మాత్రమే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహాయం చేస్తాడు.

ఈ యుగం ముఖ్యంగా సాతాను దాడుల యుగం అని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. సాతాను తన కుయుక్తులు, వ్యూహాలు మరియు ఆయుధాలతో దాడి చేస్తున్నాడు. అవి చాలా ప్రమాదకరమైన దాడులు, ఇలాంటి దాడులు ఇంతకు ముందెన్నడూ చూడలేదు. అందువల్ల, ఇటువంటి పరిస్థితులలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సన్నిధిలో ప్రత్యేకంగా సాష్టాంగం చేయాలి.

టీవీ, సోషల్ మీడియా లేదా ఇతర కార్యక్రమాలు లేదా పిల్లల పాఠశాలలు మరియు వారి కార్యక్రమాలు అయినా, అన్ని చోట్ల సాతాను మోసపూరిత మార్గాల ద్వారా భయంకరమైన పరస్థితులను సృష్టించింది. కావున సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహాయం లేకుండా తప్పించుకోవడం అసాధ్యం.

ప్రస్తుతం, మన పిల్లలను మరియు భవివ్యత్తు తరాలను దజ్జాల్ మరియు సాతాను దాడుల నుండి రక్షించడం అత్యంత ముఖ్యమైన విషయం. ఇందుకోసం, ప్రతి ఒకరు ప్రత్యేక శ్రద్ధ వహించాలి మరియు ఇక్కడి అహ్మదీ తల్లిదండ్రులు, ప్రపంచ వ్యాప్తముగా ఉన్న అహ్మదీ తల్లిదండ్రులు కృషి చేయాలి. అదే విధముగా జమాఅత్ వ్యవస్థలు కూడ ప్రయత్నించాలి.

అందుకే వివేక వంతులైన బాలబాలికల నుండి ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలా ముందు మోకరిల్లుతూ, అతని సహాయాన్ని ఆర్థిస్తూ, నిష్టాపరత యొక్క అత్యుత్తమ ప్రమాణాలను సాధించుటకు ప్రయత్నించాలి. అప్పుడే అల్లాహ్ తాలా సహాయ సహకారలతో దజ్జాల్‌ను సమర్థవంతముగా ఎదుర్కొగలము. రంజాన్ తర్వాత మనం రిలాక్స్‌గా ఉండకూడదు.హాయిగా కూర్చోకూడదు. మన ఇళ్లలో మన ఖురాన్ జ్ఞానాన్ని పెంచుకోవడానికి, ధార్మిక జ్ఞానాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించాలి. అప్పుడే ఒక ప్రత్యేక వాతావరణం మన ఇళ్ళలో సుస్థిరముగా నెలకొంటుంది.

తమ ప్రార్థనలను తామే కాపాడుకోవడానికి ప్రయత్నించాలి. సాతాను మరియు దజ్జాల్ దాడుల నుండి రక్షించబడటానికి మనం ప్రత్యేకంగా దుఆలు చేసుకోవాలి. మరియు వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

ఒకానొక సందర్భంలో, సాతాను యొక్క కుయుక్తులు మరియు పన్నాగాల గురించి ప్రస్తావిస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు: 'దజ్జాల్, వాస్తవానికి, సాతాను స్వరూపుడైన వ్యక్తిని సూచిస్తుందని గమనించాలి.అంటే 'తప్పుదోవ పట్టించేవాడు',

ఈ కాలంలో సాతానుతో అనేక యుద్ధాలు జరుగుతాయని, అయితే చివరికి సాతాను ఓడిపోతాడని చివరి రోజులకు సంబంధించి పూర్వ గ్రంథాలలో వ్రాయబడింది. " ధర్మానికి కట్టుబడి, పోరాడినచో సాతాను ఓడిపోతుందనే నమ్మకాన్ని కల్గించడం జరిగింది. మరల ఇలా తెలిపారు. "ప్రతి ప్రవక్త కాలంలో సాతాను అణచివేయబడినప్పటికీ, అది కేవలం తాత్కాలికంగా మాత్రవే. నిజానికి మసీహ్ చేతుల మీదుగా అది శాశ్వతముగా ఓడిపోతుందని నిశ్చయించడం జరిగింది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ స్థాయి మేరకు విజయపు వాగ్దానం చేశాడు: జాఇలుల్లజీన అత్తబ ఊక ఫౌఖల్లజీన కఫరూ ఇలా యౌమిల్ ఖియామతి (ఆలే ఇమ్రాన్: 56) మరల ఇలా తెలిపారు."అంటే: ' ప్రళయ రోజు వరకు నేను నీ నిజమైన అనుచరులకు ఇతరులపై ఆధికత్యను అనుగ్రహిస్తాను."

కాబట్టి, నిజమైన అనుచరుడిగా మారడానికి, హుజూర్ (అ) బోధనలను అనుసరించడానికి నిష్టాపరతను అలవర్చుకోవాలి. మరల ఇలా తెలిపారు. "కాబట్టి, ఈ చివరి రోజులలో సాతాను పూర్తి శక్తితో పోరాడుతున్నాడు, అయితే అంతిమ విజయం మనదే అవుతుంది." (మాల్ఫుజాత్ సంపుటి10, పేజీలు. 73-74, ఎడిషన్ 1984) ఇన్షా అల్లాహ్.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సాతాను మరియు దజ్జాల్ దాడుల నుండి కాపాడుతానని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానం చేశాడు. హుజూర్ (అ) కు కూడ రెండు మూడు సార్లు ప్రత్యక్షముగా కూడ ఈ దైవవాణి అందినది. కాని హుజూర్ (అ) పట్ల నిజమైన విధేయతను ప్రదర్శించేవారు మరియు వారి (అ) బోధలకు కట్టుబడి ఉండేవారు మాత్రమే దాని నుండి నిజంగా ప్రయోజనం పొందగలరు. ఈ విషయాన్ని గూర్చి ఒకానొక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "నా అనుచరులు ప్రళయ దినం వరకు నా ప్రత్యర్థులపై ఆధిపత్యం చెలాయిస్తారనేది నిజం. అయితే, ఆలోచించవలసిన విషయం ఏమిటంటే, నా చేతిలో బైఅత్ చేసే ప్రతి ఒక్కరూ నా అనుచరులలో లెక్కించబడరు. నిజమైన విధేయత స్ఫూర్తిని నింపుకోనంత వరకు, వారు నా అనుచరులుగా పరిగణించబడరు. విధేయత అంటే, వారు తమ విధేయతలో పూర్తిగా లీనమైపోనంత వరకు, వారి (అ) అడుగుజాడలోనే నడవనంత వరకు వారిపై 'విధేయత' అనే పదం ఉచ్చరించబడదు. " మరల ఇలా తెలిపారు. " సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నా కోసం ఇలాంటి ఒక సంఘాన్ని స్థాపించాలని ఆజ్ఞాపించాడని దీన్ని బట్టి స్పష్టమవుతుంది. వారు నాకు పూర్తిగా విధేయత చూపుతారు మరియు ప్రతి విషయంలోనూ నన్ను అనుసరిస్తారు. (మాల్ఫుజాత్ సంపుటి 8, పేజి 299, ఎడిషన్ 1984)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నిజంగా ఇలాంటి సమాజాన్ని ఇస్తాడు, అది మనమైనా కావచ్చు లేదా మరొకరైన కావచ్చును. అది ఇప్పుడే ఇవ్వవచ్చును లేదా భవిష్యత్తులో ఇవ్వవచ్చును. లేదా మన ముందు వచ్చినవారై ఉండవచ్చును లేదా అది మనలో కొద్దిమంది అయినా కావచ్చును. లేదా మనలో ఎక్కువ మంది అయినా కావచ్చును. మొత్తానికి హుజూర్ (అ) కు ఇలాంటి సమాజాన్ని అందించడం జరుగుతుంది. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వాగ్దానం. ఈ మాటలు ఒకరిని కదిలించే విధంగా ఉన్నాయి.

మన విధేయత యొక్క ప్రామాణికాలు ఏ స్థాయిలో ఉన్నాయి ?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్ సభ్యుల కోసం, తమను విశ్వసించేవారి కోసం చేసిన దుఆలకు మనం వారసులం అవుతున్నామా? హుజూర్ (అ)ను విశ్వసించేవారి కోసం అల్లాహ్ తాలా హుజూర్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానం మేరకు మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలను పొందుచున్నామా? హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్ సభ్యులలో చూడాలను కున్న నిష్టాపరత ప్రామాణికాలను సాధించడానికి మనం ప్రయత్నం చేస్తున్నామా? అని మనల్ని మనం విశ్లేషించుకోవాలి.

ఒకవేళ అలా కాకపోతే, ఇవి ఈ కొన్ని రోజుల ప్రార్థనలు అనబడుతాయి. కేవలం రంజాన్ సందర్భంగా చేసే దుఆలు అనబడుతాయి. అలాంటప్పుడు కొన్ని రోజుల పాటు చేసే మన ఆరాధనలు మరియు రోదనలు మనలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బహుమానాలను పొందుటకు అర్హులుగా చేయవు. నిజానికి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో బహుతలకు వారసులను చేస్తానని వాగ్దానం చేశాడు.

మరల ఈ జమాఅత్‌ను గూర్చి హుజూర్ (అ) కిస్తియే నూహ్‌లో వివరణముగా తెలిపారు: " మనోసంకల్పం లేకుండా కేవలం నాలుకతో మాత్రవే బైఅత్‌ను ధృవీకరించడం ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు." అనగా సంకల్పం మరియు దుఆలు కూడ అందుకు తోడుగా ఉండాలి. సంకల్పంతో " అందుకు అనుగుణముగా ఆచరింక పోయినచో " సంకల్పం ఉండాలి. దుఆలు చేయాలి, దానికి తోడుగా ఆచరించి చూపాలి. మరల ఇలా తెలిపారు. "కావున ఏవ్యక్తి అయితే నా బోధనలను సంపూర్ణముగా ఆచరించడో అతడు ఇన్ని ఉహాఫిజు కుల్ల మన్ ఫిద్దారి అనగా నీ ఇంటి నలుగోడలలో ప్రవేశించు ప్రతి ఒక్కరిని నేను కాపాడుతాను అని అల్లాహ్ తాలా వాగ్దానం చేసిన అట్టి నా గృహములోకి ప్రవేశించడు. (కిస్తియే నూహ్ , రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 10)

ఈ విధంగా, ప్రతి పరీక్ష మరియు విపత్తు నుండి రక్షించబడడానికి,హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఒక చిట్కాను తెలిపారు. అదేమనగా నాబోధనలకు అనుగుణంగా స్వచ్ఛతతో అల్లాహ్ తాలా అభయంలోకి రావడానికి ప్రయత్నించండి. ఆ తరువాత సాతాను మరియు దజ్జాల్ దాడులనుండి సర్వశక్తి మంతుడైన అల్లాహ్ మిమ్మల్ని ఎలా రక్షిస్తాడో మీరు చూస్తారు. అంతేగాకా సర్వశక్తి మంతుడైన అల్లాహ్ సాతానును ఓడించడానికి అవసరమైన ఆయుధాలను కూడ మనకు ధరింపజేస్తాడు. మనం రక్షించబడడమే కాకుండా, సాతానుపై దాడి చేసి ఓడించగలము, శాశ్వతంగా సాతాను నుండి దూరంగా ఉండేగలము. మరియు దజ్జాల్ దాడుల నుండి కూడ రక్షించబడగలం. దానిని నాశనం చేయగలము.

ఒక సందర్భంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:" గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అది చనిపోయింది'' అనగా సాతాను చినిపోయిందని " సాతాను చచ్చిపోయాడు అని మీరు మీ నాలుకతో పలికినంత మాత్రాన అది చచ్చిపోయినట్లు కాదు. " సాతాను చచ్చిపోయాడని మీరు మీ నడవడికల ద్వారా చూపించాలి. సాతాను చచ్చిపోయాడని మాటలతో కాకుండా చేతల ద్వారా నిరూపించి చూపాలి. " సాతాను చచ్చిపోయాడని కేవలం నోటితో ప్రచారం చేసినంత మాత్రాన ఎలాంటి ప్రయోజనం ఉండదు. మనం నిజంగా మన సాతానును మనం చంపుకున్నామని మన మాటలతో, చేతలతో, మన స్థితిగతులతో నిరూపించి చూపాలి. మరల ఇలా తెలిపారు. " చివరికి మసీహ్ కాలంలో సాతాను పూర్తిగా చచ్చిపోతాడని అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు. " మరల ఇలా తెలిపారు. " నిజానికి ప్రతి వ్యక్తికి తోడుగా ఉన్నప్పటికీ, మన ప్రియతమ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ సాతాను ముస్లిం అయ్యాడు'' ఇది సున్నత్ ద్వారా స్థాపించబడిన ఉదాహరణ. మనం సాతానును జయించాలనుకుంటే, మనం ఈ సున్నత్ ప్రకారం నడుచుకోవాలి. మరల వారు (అ) ఇలా తెలిపారు. " నేటి కాలంలో సాతాను పూర్తిగా నిర్మూలించబడతాడని సర్వశక్తిమంతుడైన దేవుడు వాగ్దానం చేశాడు. సాతాను లా హౌలా వినగానే పారిపోతాడని మీకు ఇప్పటికే తెలుసు. '' లా హౌలా పఠించడంతో సాతాను పారిపోతాడు. "కానీ కేవలం నామమాత్రముగా నోటితో లా హౌలా చదివినంత మాత్రాన పారిపోయేంత అమాయకుడు కాడు. " లా హౌలా వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి అని పఠిస్తే సాతాను పారిపోతాడని కాదు. "అలా వందసార్లు లాహౌలా చదివినా పారిపోదు . అసలు విషయమేమిటంటే, ఎవరి శరీరపు అణువణువు లా హౌలా తో నిండిఉంటుందో, ఎవరు అనుక్షణం అల్లాహ్ తాలాను సహాయంను ఆర్జిస్తుంటారో, ఎవరు అల్లాహ్ నుండి అనుగ్రహాన్ని పొందుతుంటారో వారు సాతాను నుండి రక్షింపబడుతారు."

మనస్సులో నుండి పిలుపు వెలువడాలి. అర్థం తెలిసి ఉండాలి. అంతేగాని పేదాల కలయిక మాత్రం కాకూడదు. "వారే విజయాన్ని సాధించే వ్యక్తులు." (మాల్ఫుజాత్ సంపుటి. 10, పేజీలు. 61, ఎడిషన్ 1984)

హుజూర్ (అ) ఒక సమావేశంలో మరల ఇలా తెలిపారు:

"సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌ను దుఆతో ప్రారంభించాడు మరియు దానిని దుఆతోనే ముగించాడు. దీని అర్థం మానవుడు ఎంత బలహీనుడనగా అల్లాహ్ అనుగ్రహం లేకుండా పరిశుద్ధుడు కాలేడని గుర్తుంచుకోవాలి. " సమావేశంలో ఈ విధముగా ప్రస్తావించారు. మరొక చోట దాని నివేదికలోఈ విధమైన వాక్యము కూడ ఉన్నది. " మిమ్ములను మీరే పవిత్రులుగా భావించుకోకండి. ఎందుకనగా అల్లాహ్ పవిత్రులుగా మార్చనంత వరకు ఎవరు కూడ పవిత్రులు కారు." మొత్తానికి మరల ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా నుండి సహాయ, సహకారాలు పొందకుండా ఏ వ్యక్తికూడ పవిత్రతలో ప్రగతిని సాధించలేడు. " పుణ్యులుగా ఎదగాలంటే అల్లాహ్ తాలా సహాయ సహకారాలు తప్పకుండా ఉండాలి. "ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. అల్లాహ్‌చే పునరుజ్జీవింపబడిన వ్యక్తి తప్ప అందరూ మృతులే. మార్గనిర్దేశం చేయబడిన వ్యక్తి తప్ప అందరూ మార్గభ్రష్టులే. దేవుడు చూపు ప్రసాదించిన వ్యక్తి తప్ప అందరూ అంధులే.

క్లుప్తంగా చెప్పాలంటే, అల్లాహ్ అనుగ్రహం పొందనంత వరకు ప్రాపంచిక ప్రేమ అనే సంకెళ్లు మెడకు చుట్టుకున్న గొలుసులా మిగిలిపోతాయన్నది సత్యం. అల్లాహ్‌చే అనుగ్రహించబడిన వారే అట్టి సంకెళ్ళ నుండి విముక్తిని పొందుతారు. దేవుని అనుగ్రహం కూడా దుఆతోనే ప్రారంభమవుతుందని గుర్తుంచుకోవాలి. " ఒకవేళ అల్లాహ్ అనుగ్రహం పొందాలంటే, దాని కోసం కూడా దుఆ చేయాలి. దుఆ అంటే కేవలం కొన్ని పదాలు ఉచ్చరణ మాత్రమే అని అనుకోకండి. నిజానికి దుఆ ఒక మరణాన్ని కోరుకుంటుంది. ఆ తరువాతనే జీవితం లభిస్తుంది. పంజాబీలో ఒక సామేత గలదు. అనగా జో మాంగే సో మర్ రహే మరే సో మంగన్ జా" అనగా వేడుకునేవాడు తనపై ఒక చావును తెచ్చుకోవలసి ఉంటుంది. కావున ఒకవేళ చావును స్వీకరించే ధైర్యం ఉన్నప్పుడే నీవు వేడుకోవడానికి సిద్ధముగా ఉండుము. ఒకవేళ నీవు ఇలా చేయగలిగితే, చేయాలనుకుంటేనే వేడుకొనుము. మరల ఇలా తెలిపారు. "దుఆకు ఒక అయస్కాంత తత్వం ఉంటుంది. అది దయ మరియు అనుగ్రహాలను తనవైపు ఆకర్షిస్తుంది. ఇది కూడ దుఆయేనా? " ఇలాంటి దానిని దుఆయే అనరు. " అనగా నోటితో ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ అని పలుకుతూ మనస్సులో రకరకాల ఆలోచనలు వస్తున్నచో అనగా ఫలాన వస్తువును ఇంతకు కొనుగోలు

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 21-28 SEP 2023 Issue No. 38-39.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

చేయాలి. ” నోటి నుండి ఒకటి ఉచ్చరించబడుతుండగా మనస్సు మరియు మేధస్సు మరొకవైపు ఆలోచిస్తుంటాయి. “ఫలాన వస్తువును కొనుగోలు చేయలేదు. ఈ పనిని ఇలా చేయాలి. ఒకవేళ ఇలా జరిగినచో అందుకు ఇలా చేయాలి” ప్రాపంచిక ఆలోచనలు ఎక్కువగా మేధస్సులో కదలాడుచున్నచో, నోటితో మాత్రం పేరు దుఆలను ఉచ్చరిస్తున్నచో మరల ఇలా తెలిపారు. “ అది కేవలం సమయాన్ని వృధా చేయడవే అవుతుంది. మానవుడు ఖుర్‌ఆన్ గ్రంథాన్నికి ప్రాధాన్యత ఇవ్వనంత వరకు , అందుకు అనుగుణముగా నడుచుకోనంత వరకు, అతని నమాజ్‌లన్నియు కేవలం సమయాన్ని వృథాచేయడమే అనబడుతాయి. ” అల్లాహ్ తాలా మనకు ఖుర్‌ఆన్ కరీంలో ఆదేశించిన ఆజ్ఞలను పఠించుము. రమజాన్ మాసంలో మనం చదువుతుంటాము. పాఠములను కూడ వింటాము. వాటిని ఆచరించాలి. అప్పుడు చూడండి. మీరు జీవించే జీవితమే అసలైన జీవితం అనబడుతుంది. అల్లాహ్ తాలా అనుగ్రహం పొందువారి జీవితం అనబడుతుంది.

మరల ఇలా తెలిపారు.“ పవిత్ర ఖురాన్‌లో ఇలా స్పష్టంగా వ్రాయబడింది: ఖద్ అఫ్‌లహల్ మూమినూన్ అల్లజీన హుం ఫీ సలాతిహిం ఖాషిఊన్ (మోమిన్: 2-3) అనగా దుఆలు చేస్తూ చేస్తూ ఉండగా మానవుని మనస్సు కరిగినప్పుడు అల్లాహ్ ఆస్థానంలో పూర్తి స్వచ్ఛతతో, సత్యతతో అతనిలోనే లీనమైనట్లుగా, ఆలోచన లన్నింటిని వదిలి వేసి అతనినే సహాయంను, అనుగ్రహంను యాచించునట్లుగా, ఒక రకమైన ఉద్వేగం మరియు బాధ వెలువడునట్లుగా అతని ముందు మోకరిల్లుము. అప్పుడు విజయపు ద్వారములు తెరువబడుతాయి. ” ఎవరి నమాజ్‌లు దైవభీతితో నిండియుంటాయో, వారే విజయాన్ని పొందునట్టి విశ్వాసులు. మనస్సులో ఉద్వేగం నిండినప్పుడే విజయపు ద్వారములు తెరుచుకుంటాయి. స్వచ్ఛతతో అల్లాహ్ దాసుడై మానవుడు దుఆలు చేసినప్పుడే అతనికి అల్లాహ్ అనుగ్రహాలు మరియు సహాయ సహకారాలు లభిస్తాయి. అప్పుడే విజయపు ద్వారాలు తెరుచుకుంటాయి. “ ఫలితముగా ప్రాపంచిక ప్రేమ చల్లారిపోతుంది. ఎందుకనగా ఒకే చోట రెండు ప్రేమలు ఏకం కాలేవు.

ఫార్సి పద్యం...

“అనగా నీవు భగవంతున్ని కోరుకుంటున్నావు మరియు విలువలేని ప్రపంచాన్ని కూడ. ఇది కేవలం ఒక భ్రమ మాత్రమే. ఇవి ఆలోచనలు మాత్రమే. ఇది అసాధ్యం, ఈ రెండు ప్రేమలు కలిసి ఉండలేవు, ఇవి స్పృహ తప్పిన మాటలు. ఇది పూర్తిగా పిచ్చితనం.” మరల ఇలా తెలిపారు. అందుకే అల్లాహ్ తాలాయే ఆ సూక్తి తరువాత ఇలా అన్నాడు. వల్లజీన హుం అనిల్లఘ్వి మురిజూన్ (అల్ మోమినూన్:4) ఇక్కడ వ్యర్థం అనగా ప్రపంచం అని అర్థం. ఒకసారి మానవునికి నిష్టాపరతతో, భక్తి శ్రద్ధలతో నమాజ్‌లను చదవడం అలవాటైనచో దాని ఫలితముగా ఈ ప్రాపంచిక ప్రేమ అతని హృదయంలో చల్లబడుతుంది. అనగా అతను తన ఉద్యోగం, వ్యవసాయం లేదా వ్యాపారం మొదలైనవాటిని విడిచిపెట్టాడని దీని అర్థం కాదు. అతను మోసంతో కూడిన ప్రాపంచిక కార్యకలాపాలను మరియు అల్లాహ్ మైమరిపింప జేయునట్టి పనులను విస్మరించడం ప్రారంభిస్తాడు. వాటికి దూరంగా ఉంటాడు.”అల్లాహ్ యొక్క ఆజ్ఞలకు విరుద్ధమైన ప్రాపంచిక పనుల నుండి దూరంగా ఉంటాడు. ఈ విషయాన్ని గూర్చిన మిక్కిలి వివరణ మరొక చోట ఈ విధముగా లిఖించబడింది. ఎందుకనగా ఇదే ఒకే సమావేశానికి చెందిన ప్రస్తావన. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. “ రిజాలున్ ల్లా తుల్‌హీహిం తీజారతున్ వ్వ లా బయిఉన్ అన్ జిక్‌రిల్లాహి (అన్నూర్: 38) అనగా మా దాసులలో కొందరు పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తున్న కూడ వారు నన్ను ఒక్క క్షణం కూడా మరచిపోరు.” పనులు కూడ చేసుకుంటారు. కాని అల్లాహ్‌ను మాత్రం మర్చిపోరు. మరల ఇలా తెలిపారు. “ అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచుకునేవాడు ప్రాపంచికుడు అనబడడు. అల్లాహ్‌యే గుర్తుకు రాని వ్యక్తి ప్రాపంచికుడు. ”

మొత్తానికి మరల దేవుని దాసుల విశిష్టతలను తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు. “ ఇలాంటి వారి భక్తిరోధనలు ” అనగా దేవుని దాసుల భక్తి రోధనలు “భక్తి శ్రద్ధలు, దైవంలో లీనం కావాలనే తపన, దేవుని సన్నిధిలో ప్రదర్శించే విధేయతల ఫలితముగా ఒక వ్యక్తి ధార్మిక అభిమానం ప్రాపంచిక అభిమానంపై, ప్రేమ, దురాశ, దురాశ, విలాసం మరియు ఐశ్వర్యం వంటి వాటిపై, ఆధిక్యతను చాటుతాయి. ” ఇది ధర్మమునకు ప్రాపంచికతపై ప్రాధాన్యతనిచ్చు నిర్వచనం “ దీనికి కారణం, సూత్రప్రాయంగా, ఒక పుణ్యకార్యం తదుపరి పుణ్యకార్యాన్ని ఆకర్షిస్తుంది మరియు ఒక పాపపు పని తదుపరి పాపపు పనిని ప్రేరేపిస్తుంది. కావున ప్రజలు తమ ప్రార్ధనలలో భక్తి శ్రద్ధలను చూపించినప్పుడు, దాని ఫలితముగా వారు చెడును ద్వేషిస్తుంటారు. మరియు వారు ఈ దుర్మార్గపు ప్రపంచం నుండి తప్పించుకుంటారు. ఈ లోకపు ప్రేమ చల్లారి, దేవుని ప్రేమ వారిలో ఉద్భవిస్తుంది” (మాల్ఫూజాత్, సంపుటి 10, పుట 62-64 అనుబంధం) నమాజ్‌లు వారిని పుణ్యాలవైపు తీసుకవెళ్ళుతాయి. ప్రాపంచిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నప్పటికి ప్రాపంచికత వారి లక్ష్యమై ఉండదు. గత జుమా ప్రసంగంలో నేను లా ఇలాహా ఇల్లల్లాహును వివరిస్తూ కూడ ఈ విషయాన్ని ప్రస్తావించాను. వారి లక్ష్యం, వారి అభిమానం అన్నియు అల్లాహ్ ఉనికియే అవుతాయి.

మన సాతానును మనం నిర్మూలించాలంటే మనం సాధించవలసిన ప్రమాణికం ఇదే. మనం సాతానును పారద్రోలడానికి లా హౌలా అని పఠిస్తే, ప్రతి క్షణం, సర్వశక్తిమంతుడైన దేవుడే అన్ని సామర్థ్యాలకు మరియు శక్తికి అధిపతి అని మన మనస్సులలో గట్టిగా నాటుకోవాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆజ్ఞ లేకుండా ఆకు రాలదు. మనలో చాలా మంది ఇదే మా విశ్వాసం, మేము కూడ నమ్ముతాము అని చెబుతారు కానీ ఈ నమ్మకాన్ని ఆచరణలో పెట్టే సమయం వచ్చినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాపై ఉన్న ప్రేమ కంటే ఇతర భయాలు, ప్రాపంచిక ఆందోళనలు, ప్రేమలు మరియు కోరికలు ఆధిక్యతను చాటుతాయి.

కాబట్టి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై నిజమైన విశ్వాసం మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క నిజమైన ఆరాధన మన శరీర ప్రక్రియలను మరియు మన మనస్సును రెండింటినీ ప్రభావితం చేయాలి. ఇలా మన ఆరాధనా ప్రమాణంగా మారినప్పుడు, మన బాహ్య మరియు ప్రాథమిక నైతికతలు కూడా ఉన్నత శిఖరాల వైపు పురోగ మిస్తాయి. హృదయాలు, మనస్సులు మరియు ఆత్మలు పరిశుద్ధమవుతాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ రక్షణలోకి రావడం ద్వారా, సాతాను యొక్క వివిధ దాడులు మరియు మోసాల నుండి మానవులు రక్షించబడతారు. అన్యారాధులను పక్కనబెట్టి ఎవరూ చొరబడలేని స్థితిలో ఆరాధనలు చేయి స్థాయిలకు చేరుకుంటారు. ప్రార్థనలు మరియు ఆరాధనల హక్కులను చెల్లించడంతో పాటు మనం ఈ విషయాన్ని కూడ ఎల్లప్పుడు మన ముందుంచుకోవాలి. ఆ విషయంను గూర్చి ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. నమాజ్ ప్రార్థనల మూలం. (మాల్ఫూజాత్, సంపుటి 7, పుట 367, ఎడిషన్ 1984)

ఈ సారాన్ని సాధించడానికి మనం కృషి చేసినప్పుడు, ప్రార్థన మరియు నమాజ్‌ల హక్కులను నెరవేర్చిన వారము అవుతాము. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు సామీప్యత పొందిన వారిగా మనం అవుతాము. మన ఆత్మలలో మరియు మన భౌతిక జీవితంలో విప్లవాన్ని తీసుకువచ్చే వారిగా మనం అవుతాము. అలా కానిచో కేవలం భౌతిక ప్రార్థన వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. నమాజ్‌లు చేయడానికి మసీదుకు వెళ్లి ఆరాధించే వారు లెక్కలేనన్ని మంది ఉన్నారు, కానీ వారు అన్యాయాలు మరియు క్రూరత్వాలలో అన్ని హద్దులు దాటి ప్రవర్తిస్తుంటారు. ఈ ఉగ్రవాద సంస్థలు మరియు మతాధికారులు అని పిలవబడేవారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని ప్రవక్త పేరిట అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారు. ఈ వ్యక్తులు ప్రపంచ శాంతిని నాశనం చేస్తున్నారు. ప్రాపంచిక ప్రయోజనాల కోసం అన్యాయాలు చేసే ప్రాపంచిక వ్యక్తుల కంటే క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. వారు ప్రాపంచిక ప్రయోజనాల కోసం అన్యాయాలు అక్రమాలు చేస్తుంటారు. కాని ఈ వ్యక్తులు అత్యంత దయామయుడు మరియు కరుణామయుడైన అల్లాహ్ మరియు ప్రజలందరికీ కరుణా మూర్తి అయినా మన ప్రవక్త పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారు. వారి దుష్ట ఉదాహరణలు అహ్మదీయులను అత్యున్నత స్థాయిలో ఇస్లామిక్ బోధనల ఉదాహరణలను స్థాపించడానికి ప్రేరేపించాలి. మన ప్రార్థనలు, ఆరాధనలు మరియు దుఆలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను పొందేలా ఉండాలి. మనం ఈ లక్ష్యాన్ని సాధించినప్పుడే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మనం చేసిన బైఅత్ హక్కును నెరవేర్చినవారము అవుతాము. మరియు రంజాన్ మాసపు శుభములను కూడా పొందుతాము.

మన ప్రార్థనలు ఎలా ఉండాలి? మనం ఆయా ప్రార్థనల హక్కులను ఎలా నెరవేర్చాలి?

ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. “ నమాజ్‌యే అన్ని కష్టాలను తగ్గించడానికి మరియు అన్ని విపత్తులను దూరం చేయడానికి సహాయపడుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ”నమాజ్ వలనే అన్ని రకాల సమస్యలు దూరమవుతాయి. “ అన్ని కష్టాలు తొలిగిపోయాతాయి. కాని నమాజ్ అంటే ప్రతిరోజు సామాన్యులు చేయునట్టి నమాజ్ కాదు. నమాజ్ అంటే మానవుని మనస్సు మృదువుగా మారునట్టిది. ”కరిగిపోతుంది.“దేవుని ఆస్థానంలో పడిపోయి కరిగిపోవడం ప్రారంభమవుతుంది. మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా మనం నమాజ్‌లను కాపాడుతున్నామంటే అది మన నమాజ్‌ల అవసరం దేవునికి ఉన్నదని ఏమాత్రం కాదు. ”

మనం నమాజ్‌లు చేస్తుంటాము. లేదా వాటిని నిలబెట్టుతుంటాము. అలా చేయడానికి గల కారణం అల్లాహ్‌కు మన నమాజ్‌ల అవసరం ఉన్నదని కాదు. “దేవునికి మన నమాజ్‌ల అవసరం లేదు. ” మరల ఇలా తెలిపారు. దేవుని మన నమాజ్‌ల అవసరం ఏమాత్రం లేదు. “అతడు సకల లోకాల నుండి ఏమి ఆశించనివాడు. అతనికి ఎవరి అవసరం లేదు. దీని అర్థమేమనగా మానవునికి నమాజ్‌ల అవసరం ఉన్నది. ఇదొక గోప్యమైన అంశం. మానవుడు స్వయముగా తన శ్రేయస్సును కోరుకుంటాడు. ” మానవుడు తన శ్రేయస్సును కోరుకుంటాడు. ఇదే వాస్తవం. “ అందుకే అతడు అల్లాహ్ తాలాతో సహాయంను ఆర్జిస్తుంటాడు. ” తన శ్రేయస్సుకోసం అల్లాహ్ నుండి సహాయాన్ని కోరుతుంటాడు. ఎందుకనగా మానవుడు అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని ఏర్పర్చుకున్నచో నిజమైన శ్రేయస్సు ను పొందగలడు. ఇలాంటి వ్యక్తిని ప్రపంచం మొత్తం వ్యతిరేకిస్తుంది. ఆ వ్యక్తి ఎప్పుడు నాశనమవుతాడు అని చూస్తుంటారు. (8వ పేజిలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz